ప్రజాహితమే మా అభిమతం
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
సోమవారం, 05 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 125
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM



## తెరుచుకున్న బద్రీనాథ్ ఆలయం

చార్‌ధామ్ యాత్రలో కీలకమైన బద్రీనాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయి. ఈరోజు ఉదయం సరిగ్గా 6 గంటలకు ఆలయ తలుపులను తెరిచారు. ఈ సందర్భంగా హెలికాప్టర్‌పై నుంచి భక్తులపై పుష్పవర్షం కురిపించారు. బద్రీనాథ్ తలుపులు తెరిచిన వెంటనే గత ఆరు నెలలుగా వెలుగుతున్న అఖండ జ్యోతిని చూసేందుకు దేశ, విదేశాల నుంచి దాదాపు పదివేల మందికిపైగా భక్తులు బద్రీనాథ్ ధామ్ చేరుకున్నారు.

మిగతా 2 లో..



## దేశవ్యాప్తంగా ప్రశాంతంగా నీట్-2025 పరీక్ష

20.8 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరు
ప్రశ్నపత్రం కఠినంగా ఉందన్న అభ్యర్థులు

వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష నీట్ యూజీ-2025 దేశవ్యాప్తంగా విజయవంతంగా ముగిసింది. జాతీయ పరీక్షల మండలి (%చీూ%) ఈ పరీక్షను భారత్‌లోని 548 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో మొత్తం 5,453 కేంద్రాల్లో పకడ్బందీగా

మిగతా 2 లో..




# మిస్ వరల్డ్ పోటీలకు అంతా సిద్ధం

## ఈ నెల 10 నుంచి ప్రారంభం కానున్న పోటీలు

- భాగ్యనగరంలో అందాల పోటీల హడావుడి
- నగరానికి చేరుకుంటున్న పలు దేశాల అందగత్తెలు
- జిగేల్ మనేలా మెరుస్తున్న హైదరాబాద్
- రహదారులు, కూడళ్లు సుందరీకరణ




తెలంగాణలో అందాల పోటీల హడావుడి ప్రారంభమైంది.. పలు దేశాల అందగత్తెలు హైదరాబాద్ నగరానికి చేరుకుంటున్నారు. వారికి నిర్వాహకులు ఘన స్వాగతం పలుకుతున్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలకు అంతా సిద్ధమైంది. వివిధ దేశాల సుందరీమణులు హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు.. కెనడా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మిస్ కెనడా క్యాథరన్ మోరిసన్‌కు ఘనస్వాగతం లభించింది. యువతులు సంప్రదాయ నృత్యాలు చేస్తుండగా.. తెలంగాణ సంప్రదాయం ప్రకారం హారతి పట్టి, నుదుట బొట్టుపెట్టి, మెడలో పూలమాల వేసి ఆహ్వానించారు. అనంతరం ఆమెను ఆతిథ్యం ఇచ్చే హోటల్‌కు తీసుకువెళ్లారు. ఈ నెల 10 నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ -2025 పోటీలు జరగనున్నాయి. ఇందులో 120 దేశాల ప్రతినిధులు పాల్గొంటారు. 150 పైగా దేశాల్లో ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఇప్పటికే మిస్‌వరల్డ్ సంస్థ %జజుూ%, చైర్‌సర్సన్ మిస్ జూలియా ఎవెలిన్ మోర్లీ, మిస్‌వరల్డ్ ప్రతినిధి మిస్ కెర్రి హైదరాబాద్ చేరుకున్నారు. ఇవాళ, రేపు 120 దేశాల నుంచి పోటీదారులు, ప్రతినిధులు నగరానికి చేరుకుంటారు. మిస్‌వరల్డ్ పోటీదారులు, ప్రతినిధులకు శంషాబాద్ విమానాశ్రయంతోపాటు హోటళ్ల దగ్గర కట్టుదిట్టమైన

మిగతా 2 లో..

# చర్చల ఊసేలేదు

## నక్సల్స్ తో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్

- నక్సల్స్ తో ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ
- కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ప్రజలు నమ్మడం లేదు
- కులగణన నిర్ణయం చారిత్రాత్మకం
- ఇది కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం
- కేంద్ర మంత్రి, బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



కేంద్ర ప్రభుత్వం ఎన్‌కౌంటర్, కాల్పులపై వెనక్కి తగ్గి మావోయిస్టులపై చర్చలు జరపాలని.. ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ సహా పలు పార్టీలు ఎన్డీయే ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు కొన్ని పార్టీల నేతలు ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు లేఖలు సైతం రాశారు. ఆపరేషన్ కగార్ ఆపేదే లేదని, మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్ అంటూ కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ లోని కొత్తపల్లిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం నాడు హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తపల్లిలో బండి సంజయ్ మాట్లాడుతూ.. మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టన పెట్టుకున్నోళ్లతో ఎలాంటి చర్చలు ఉండవు. మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్ ప్రభుత్వం. గతంలో మందుపాతరలు పెట్టి కాంగ్రెస్, బీజేపీ, టీడీపీసహా ఎంతో మంది నేతలను చంపినోళ్లు నక్సల్స్ కాదా. అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి

మిగతా 2 లో..

## పాక్‌కు జల సంక్షోభం!

- బగ్లిహార్ డ్యామ్ వద్ద చినాబ్ నీటిని నిలిపివేత
- త్వరలో కిషన్‌గాంగ్ డ్యామ్ వద్ద చర్యలు
- పాక్‌కు దీటుగా బదులిస్తున్న భారత్



పాకిస్తాన్‌కు భారత్ మరో షాకిచ్చింది. చినాబ్ నదిపై ఉన్న బాగ్లిహార్ డ్యామ్ నుంచి నీటి విడుదలను భారతదేశం నిలిపివేసింది త్వరలో జీలం నదిపై ఉన్న కిషన్‌గాంగ్ డ్యామ్ వద్ద ఇలాంటి చర్యలను చేపట్టాలని భావిస్తున్నట్లు ఓ అధికారి వార్తా సంస్థ పీటీఐతో అన్నారు. ఈ జలవిద్యుత్ ప్లాంట్లు రాంబన్, జమ్మూలోని బాగ్లిహార్, ఉత్తర కాశ్మీర్‌లోని కిషన్‌గాంగ్ డ్యామ్ ద్వారా భారతదేశం నుంచి పాకిస్తాన్‌కు నీటిని విడుదల చేస్తారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలోని బైసరన్ లోయలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడితో భారత్, పాకిస్తాన్ మధ్య పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఆ ఉగ్రదాడిలో నేపాల్ టూరిస్ట్ సహా 26 మంది ప్రాణాలు కోల్పోయారు, వారిలో ఎక్కువ మంది పర్యాటకులు ఉన్నారు. పహల్గాంలో టెర్రరిస్టుల దాడి తరువాత భారతదేశం సింధూ జలాల ఒప్పందం (%×బొ%) నిషేధించినట్లు ప్రకటించింది. 1960లో ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిత్వం వహించిన దశాబ్దాల నాటి ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా నిషేధించింది. భారతదేశం నుంచి పాకిస్తాన్ కు సింధు జలాలు విడుదల చేయకుండా చర్యలు చేపట్టి దాయాదిని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తోంది భారత్. తాజాగా బాగ్లిహార్ డ్యామ్ నుంచి పాకిస్తాన్‌కు నీటి ప్రవాహాన్ని నిలిపివేశారు. కిషన్‌గాంగ్ ప్రాజెక్టుపై

మిగతా 4 లో..

## ప్రధాని మోదీతో ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ మార్షల్ భేటీ

భారత సైన్యానికి రష్యా ఇగ్లా-ఎస్ క్షిపణి!!



భారత వాయుసేన అధినేత ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ఢిల్లీలోని తన లోక్ కళ్యాణ్ మార్గ్ నివాసంలో ఆదివారం నాడు ప్రధాని మోదీతో ఐఏఎఫ్ చీఫ్ మార్షల్ భేటీ అయ్యారని వార్తా సంస్థ ఏఎన్ఐ తెలిపింది. ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని

మిగతా 4 లో..

## ఆర్టీసీ నేతలతో చర్చలకు సిద్ధం


మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

ఈనెల 5,6 తేదీల్లో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులతో చర్చలకు సిద్ధమని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండ్‌లో మంత్రి ఆకస్మికంగా పర్యటించారు. ప్రయాణికులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, కార్మిక నేతలతో చర్చలకు సిద్ధంగా ఉన్నాం. ఆర్టీసీ మన కుటుంబం. సమస్యలపై మాట్లాడి పరిష్కరించుకుంటాం. చర్చలకు సిద్ధమని ఆర్టీసీ ఉద్యోగులు కూడా అన్నారు. రవాణా వ్యవస్థ బాగుండాలని కొత్త బస్సులు కొనుగోలు చేశాం.

మిగతా 3 లో..

## నేడు రాష్ట్రంలో నితిన్ గడ్కరీ పర్యటన

26 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన



తెలంగాణలో సోమవారం కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పర్యటించనున్నారు. స్థానిక కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో కలిసి రాష్ట్రంలో 5 వేల 4 వందల కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టిన 26 ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలను గడ్కరీ చేయనున్నారు. ఉదయం 9 గంటలకు నాగ్ పూర్ ఎయిర్ పోర్టు నుంచి హెలికాప్టర్ లో సిర్పూర్ కాగజ్ నగర్ కు బయలుదేరుతారు. ఉదయం 10.15కి కాగజ్ నగర్ చేరుకొని 10.30 నుంచి 11.30 వరకు జాతీయ రహదారుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11.45 కు కాగజ్ నగర్ నుంచి బయలుదేరి హైదరాబాద్ నగర శివారులోని కన్హా శాంతివనంకు మధ్యాహ్నం ఒంటిగంటకు

మిగతా 2 లో..

## హైకోర్టు సిట్టింగ్ జడ్జి కన్నుమూత

అనారోగ్యంతో తుది శ్వాస విడిచిన గిరిజా ప్రియదర్శిని



తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ మాటూరి గిరిజా ప్రియదర్శిని (61) ఆదివారం ఉదయం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఆమె వయసు 61 సంవత్సరాలు.

మిగతా 4 లో..

## దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను విస్మరించిన బీఆర్ఎస్

- గత ప్రభుత్వం కాళేశ్వరంపైనే దృష్టి పెట్టింది
- ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి, కందమల్ల పునఃప్రారంభం
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




ఎస్సెల్బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ) సొరంగ మార్గం ప్రాజెక్టును ఎలాగైనా పూర్తి చేస్తామని, నిలిచిపోయిన కందమల్ల ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

మిగతా 2 లో..

## రష్యా ఫైటర్ జెట్ కూల్చివేసిన ఉక్రెయిన్

నోవోరోసిస్క్ నగరంలో అత్యవసర స్థితి
ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా ప్రతీకార దాడి



రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్ సంచలనం సృష్టించింది. రష్యాకు చెందిన సుఖోయ్-30 (ఎస్‌యూ-30) యుద్ధ విమానాన్ని తమ సముద్ర ఆధారిత మానవ రహిత నౌక (డ్రోన్) నుంచి ప్రయోగించిన క్షిపణితో కూల్చివేసినట్లు ఉక్రెయిన్ సైనిక గూఢచార సంస్థ (జీయూఆర్) సంచలన ప్రకటన చేసింది. ప్రపంచ యుద్ధ చరిత్రలో సముద్ర డ్రోన్ సహాయంతో

మిగతా 2 లో..

# సంపాదకీయం

## తెలుగువారందరికీ గర్వకారణమే

అమరావతి సాకారం కాబోతున్నది. ప్రధాని మోడీ పునర్నిర్మాణ పనుల్లో పాల్గొనడం...ఏడాది కాలంగా చంద్రాబు అమరావతి పునర్నిర్మాణానికి అహర్నిశలు కష్టపడడంతో ఆంధ్రప్రదేశ్ కీలక మైలురాయిని చేరుకుంది. నిజానికి జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో అమరావతిని నిర్మించివుంటే చరిత్ర గుర్తించేది. ఇప్పుడు అమరావతి చరిత్రలో జగన్ చోటులేకుండా చేసుకున్నారు. అంతేగాకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లు కాలం వెళ్లదీసారు. చంద్రబాబు విజన్‌కు జగన్ ఆలోచనకు ఎంతో వ్యత్యాసం ఉంది. చంద్రబాబును కాదనుకుని ఒక్క ఛాన్స్ అని అభ్యర్థించిన జగన్‌కు పట్టం కట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఓ పదేళ్లు వెనక్కి పోవడమే గాకుండా అప్పులకుప్పగా మారింది. అప్పులు చేసిన జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలో ముంచారు. యువకుడైన జగన్‌కు నిజంగానే మంచి ఆలోచనలు ఉండివుంటే ఎపి భవిష్యత్ మరోలా ఉండేది. విజన్ ఉండాలి. పట్టుదల ఉండాలి. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనులు చేయగలగాలి. బటన్ నొక్కి అప్పులు చేసిన జగన్ విజన్ లేని నేతగానే నిలిచిపోతాడు. ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమిష్టి ప్రయోజనాలు కూడా ఆశిస్తారు. విద్య,వైద్యం, నీరు,రోడ్లు వంటి సౌకర్యాలపై ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రయత్నాలు సాగుతుండాలి. అందుకే ఇవేవీ లేకపోవడం వల్లనే జగన్ ఐదేళ్ల పాలనలో అనేక అనర్థాలు జరిగాయి. ప్రజలపై అప్పుల భారం పడింది. అందుకే మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి రావడంతో అది సాకారం కాబోతున్నది. గత పదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది. అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనా కాలంలో ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండలేదు. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో లేకుండా జగన్ పాలన సాగించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడతో జగన్ ఎపిని అందకారంలోకి నెట్టారు.రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. జగన్ తన ఐదేళ్ల పాలనాకాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఎపి తీవ్రంగా నష్టపోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో చంద్రబాబు నిర్ణయంతో ఇప్పుడు హైదరాబాద్ ఎలా అభివృద్దిలో పెనవేసుకు పోయిందో కళ్లకు కనిపిస్తోంది. రేపటి అమరావతిలోనూ ఇదే కనిపిస్తుంది. విభజనకు గురైన 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనివార్యంగా ఇప్పుడు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతోంది. ఓ ఐదేళ్ల తరవాత అమరావతితో రూపురేఖలు మారుతాయి. భారత్‌లో ఓ అద్భుత నగరం ఆవిష్కృతం అవుతుందనడంలో సందేహం అవసరం లేదు. ఉమ్మడి ఎపిలో హైదరాబాద్ అనేది తెలుగు వారికి ఒక విద్యా, వ్యాపార, నివాస, ఉపాధి వనరుగా మారిపోయింది. విశాఖపట్నం, విజయవాడ ఆ స్థాయి నగరాలు కావు కనుకనే చంద్రబాబు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతున్నారు. చంద్రబాబును తిట్టి పోసుకుంటున్న వారే రేపు స్తుతిస్తారు. విశాలమైన సముద్ర తీరంతో పాటు, పలు విమానాశ్రయాలు, ఓడరేవులు ఉన్న ఎపి ఇక అమరావతితో మరింతగా అలరారడం ఖాయం. హైదరాబాద్ లాంటి విస్తృత అవకాశాలు గల ఒక నగరం ఆంధ్రకు లేని లోటును అమరావతి తీర్చనుందనడంలో సందేహం లేదు. అంతేకాదు అంతర్జాతీయనగరంగా హైదరాబాద్÷–కు పోటీగా విస్తరిస్తుందనడంలోనూ సందేహం అవసరం లేదు. నిజానికి జగన్ అధికారంలోకి రాకుండా ఉండివుంటే ఈపాటికి అమరావతి సాక్షాత్కరించేది. అమరావతి అంటే... లక్షలాదిగా నివసించే ప్రజలు, ప్రపంచస్థాయి పెద్ద పెద్ద వ్యాపార, వాణిజ్య భవనాలు, పబ్లిక్ పార్కులు, వినోద కేంద్రాలు, ఐకానిక్ నిర్మాణాలు, సువిశాలమైన రహదారులు, నైట్ లైఫ్ వినోద కార్యకలాపాలు అందించే సఫారీ టూర్ల వెసులుబాట్లు, టూరిస్ట్ ఆకర్షణలు. ఇవేగాక అంతర్గత రవాణా సదుపాయాలువంటివన్నీ అందుబాటులోకి వస్తాయి. అనేక సదుపాయాల సముదాయంగా అమరావతి పేరిట ఒక మహానగరం నిర్మించాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పం అభినందనీయం. ప్రపంచంలో అనేక నగరాలను తిరిగి, అధ్యయనం చేసిన అనుభం చంద్రబాబుది. ఆయన తన రాజకీయ జీవితం కన్నా తన పేరు చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించే వ్యక్తి. చంద్రబాబు దార్శనికుడు కావడం వల్ల ప్రపంచ స్థాయి నగరంగా 'అమరావతి'కి బలమైన పునాదులు వేస్తున్నారు. తన దార్శనికతతోనే అమరావతిని ఓ అద్భుత వాణిజ్య నగరంగా తీర్చిదిద్దే పనిలో ప్రధానిని ఆహ్వానించి పునాది వేయించడం,పునరావిష్కృతం చేయడం చరిత్రలో నిలిచే మహోజ్వల ఘట్టం. ఇది పూర్తిగా సాకారం కావడానికి కనీసం ఓ దశాబ్ద కాలం పట్టవచ్చు. అప్పటి వరకు చంద్రబాబును ప్రలజు ఆదరిస్తే ఎపిని అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నం చేస్తారు. చంద్రబాబు నాయుడు దార్శనికతకు సజీవ సాక్ష్యంగా చరిత్రలో అమరావతి నగరం నిలిచిపోతుంది. కృష్ణా పరివాహక ప్రాంతంకావడం నీటికొరత లేకుండా అమరావతి అలరారుతందనడంలో సందేహం లేదు. అమరావతి భారతదేశంలో అద్భుత నగరంగా నిలిచిపోతే తెలుగువారందరికీ గర్వకారణమే.

## తెరుచుకున్న బద్రీనాథ్ ఆలయం

ఇక, ఆలయ ద్వారాలను తెరిచిన సందర్భంగా.. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. దాదాపు 40 క్వింటాళ్ల బంతిపువ్వులతో అందంగా తీర్చిదిద్దారు. ఛార్‌దామ్ యాత్రలో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు శుక్రవారం (మే 2న) ఉదయం 7 గంటలకు తెరుచుకున్న విషయం తెలిసిందే. అంతకుముందు అక్షయ తృతీయ రోజున (ఏప్రిల్ 30న) గంగోత్రి, యమునోత్రి ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయి. ఈ సందర్భంగా బద్రినాథ్ చేరుకున్న ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ ధామి ఆలయ తలుపులు తెరిచిన తర్వాత స్వామివారిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. సీఎం ధామి మీడియాతో మాట్లాడుతూ ... "ఈ రోజు చాలా పవిత్రమైన రోజు. ఇవాళ బద్రినాథుడి ద్వారాలు తెరుచుకున్నాయి. ఉత్తరాఖండ్ పవిత్ర భూమికి చేరుకున్న యాత్రికులందరినీ నేను స్వాగతిస్తున్నాను. యాత్రికులందరి ప్రయాణం సజావుగా పూర్తి కావాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రధాని మోదీ నాయకత్వంలో బద్రినాథుడి ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.నిన్న జోషిమఠ్ నిర్మాణం, భద్రతా పనుల కోసం మేము ప్రధాని, హెూంమంత్రిని అభ్యర్థించాం. వివిధ అభివృద్ధి పనులకు మాకు నిధులు ఇవ్వాలని కోరాం. మా అభ్యర్థన మేరకు రూ. 1700 కోట్లు ఇచ్చేందుకు ఆమోదించారు. అందులో మొదటి విడతగా రూ. 292 కోట్లు నిన్న విడుదలయ్యాయి. ఇందుకుగాను ప్రధాని,హెూంమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని ముఖ్యమంత్రి ధామి అన్నారు.ఇక, ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. చార్‌ధామ్ యాత్రకు పోలీసులు, భద్రతా బలగాలు



భారీ బందోబస్తు కల్పించాయి. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని భక్తులకు అధికారులు సూచిస్తున్నారు.

# మిస్ వరల్డ్ పోటీలకు అంతా సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

భద్రత కల్పించాలని %జూ% రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ వస్తున్నవారు తెలంగాణలో పర్యాటక ప్రదేశాలను సందర్శించేలా ఆయా ప్రదేశాలను సుందరీకరించాలన్నారు రామకృష్ణారావు.. ఇదిలాఉంటే.. మిస్‌వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ రెడ్డి.. సోమవారం రివ్యూ నిర్వహించనున్నారు. తెలంగాణను మెడికల్ టూరిజం హబ్‌గా ప్రపంచానికి పరిచయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. మిస్ వరల్డ్ పోటీల వేదికగా ఈ విషయం ప్రపంచానికి చెప్పేందుకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. మెడికల్ టూరిజంపై ప్రచారం చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా హెల్త్ టూరిస్టులను ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోంది. తక్కువ ఖర్చుతో అందిస్తున్న వైద్య సేవలు, మెడికల్ టూరిజంలో తెలంగాణ సాధిస్తున్న ప్రగతిని తెలియజేసేలా %సూ×+% ఆస్పత్రిలో మెడికల్ టూరిజం ఈవెంట్ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయిమరో వైపు ఈనెల 13న మిస్ వరల్డ్ పోటీదారులు చార్మినార్ దగ్గర హెరిటేజ్ వాక్ నిర్వహంచనున్నారు. ఇందుకోసం మదీనా, పత్తర్‌గట్టి, గుల్జర్ హౌస్, చార్మినార్, లాడ్ బజార్ గాజుల మార్కెట్ నుంచి చౌమొహల్లా ప్యాలెస్ వరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో షాపులకు కూడా మెరుగులు దిద్దుతున్నారు. రహదారులు, కూడళ్లు, పర్యాటక కేంద్రాలు, ముఖ్యమైన భవాలను అందంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ నడుంబిగించింది. అందాల భామలు, అతిథులు తిరిగే రహదారులపై గుంతల్లేకుండా చూసుకోవడం, లేన్ మార్కింగ్, కాలిబాటలు, కూడళ్ల సుందరీకరణ, పచ్చదనం ఏర్పాట్లను యుద్ధప్రాతిపదిన పూర్తి చేయాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదిశగా యంత్రాంగానికి ఆదేశాలు సైతం జారీ చేశారు.ఇప్పుడిప్పుడే ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేవారు ఇప్పటికే నగరానికి చేరుకోవడం ప్రారంభించారు.పోటీదారులు, అతిథులు శంషాబాద్ విమానాశ్రయం నుంచి నగరంలోకి చేరుకునే అన్ని రోడ్లను బల్దియా చక్కదిద్దుతోంది. అటువైపు వెళ్లే రోడ్లు, చుట్టుపక్కల ప్రాంతాలను ముస్తాబు చేయాలని నిర్ణయం తీసుకుంది. రోజంతా పారిశుద్ధ్య నిర్వహణకు జోనల్, సర్కిళ్ల స్థాయిలో కమిటీలు వేసింది. 151 కి.మీ. రోడ్లను కేంద్ర కార్యాలయం మ్యాపింగ్ చేసి, పర్యవేక్షణకు ఉన్నతాధికారులను బాధ్యులుగా నియమించింది. ప్రపంచ సుందరి పోటీలకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలను సైతం జీహెచ్ఎంసీ చేపట్టబోతోంది. నగరంలో ఉన్న 250 బస్టాపులపై ఫ్లెక్సీ బోర్డులు, పలు వారసత్వ కట్టడాలు, రహదారుల్లో రూ.1.8 కోట్లతో ఎల్ ఈడీ విద్యుద్దీపాల ఏర్పాటు, సెల్ఫీ పాయింట్లు, ఇతరత్రా ఏర్పాట్లు పురోగతిలో ఉన్నాయి. పోటీదారులు, అతిథులు ఆ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో విహరించే అవకాశం ఉండటంతో రూ.1.89 కోట్లతో పైవంతెనలపై క్రాష్ బారియర్లు, రోడ్లు విభాగినులు, కాలిబాటలకు రంగులు సైతం వేస్తున్నారు. యూటర్న్‌లు, రహదారులకు మరమ్మతులు,లేన్ మార్కింగ్ చేస్తున్నారు. చౌమహల్లా ప్యాలెస్ ,చార్మినార్, తదితర ప్రాంతాలనూ అతిథులు సందర్శిస్తారని అధికారులు చెబుతున్నారు. అక్కడా మరమ్మతులు చేస్తున్నట్లు జీహెచ్ ఎంసీ చెప్పింది.




# చర్చల ఊసేలేదు

మొదటిపేజీ తరువాయి..

ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులు. వాళ్లు తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు. కేంద్రం తీసుకున్న కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. ఇది కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరంగా ఉంది. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ సర్కార్ చేపట్టనున్న కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో తెలంగాణలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. బీసీల జనాభాను తగ్గించి చూపారు. కనుక కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు. 6 గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. పాస్ పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే. ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలంటూ పోటీ పడుతున్నాయి. కానీ నక్సల్స్ తో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్' అని బండి సంజయ్ స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అన్ని రంగాల్లో న్యాయం జరిగేలా చూసేందుకు కేంద్రం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.




## దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను విస్మరించిన బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..

మిర్యాలగూడలో ఆయన ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే అధికంగా దృష్టి సారించిందని, దీనివల్ల దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఎస్సెల్బీసీ, దేవాదుల వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత పాలకులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టుల విషయంలోనూ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి రంగం కోసం ప్రత్యేకంగా రూ.23 వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ నిధులతో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణలోని ఇతర జిల్లాల సాగునీటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.




## త్వరలో పెరగనున్న మెట్రో రైలు ఛార్జీలు!

### మే రెండోవారం నుంచి అమల్లోకి!!

త్వరలోనే హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలు పెరగబోతున్నాయి. మే రెండోవారం నుంచి పెంచిన ఛార్జీలు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని మెట్రో వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఎల్ అండ్ టీ కంపెనీ ఛైర్మన్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన వచ్చేవారం భారత్‌కు రాగానే ఛార్జీల పెంపు ఖరారుపై క్లారిటీ రానుంది.వీటి ద్వారా ఏడాదికి అదనంగా రూ.150 కోట్ల వరకు రాబట్టుకునేలా ఎల్ అండ్ టీ, హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ కసరత్తు చేస్తోంది. ఛార్జీలు పెంచబోతున్నట్లు ఇప్పటికే మెట్రో నిర్వాహణ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మెట్రోలో కనిష్ఠ టికెట్ రూ.10, గరిష్ఠ టికెట్ రూ.60 ఉంది. గరిష్ఠం రూ.75 వరకు పెరిగే ఛాన్స్ ఉంది.మెట్రో ఆపరేషన్స్, మాల్స్ అద్దెలు, ప్రకటనల ద్వారా ఏటా రూ.1500 కోట్ల వరకు ఆదాయం మెట్రోకు సమకూరుతోంది. మెట్రో నిర్వహణ, బ్యాంకు రుణాలపై వడ్డీ చెల్లింపులు తదితర ఖర్చులన్నీ కలిపి రూ.2 వేల కోట్ల వరకు వ్యయం అవుతోందని హైదరాబాద్ మెట్రో వర్గాలు చెబుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు రూ.6,500 కోట్ల నష్టం వచ్చినట్లు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ వర్గాలు పేర్కొన్నాయి. స్టేషన్లు, ప్రకటనలు, మాల్స్‌లో రిటైల్ స్పేస్ లీజ్‌తో ఆదాయ మార్గాలను మెరుగుపర్చుకోవడానికి సంస్థ నిరంతర ప్రయత్నాలు చేస్తున్నా ఆశించినంతగా ఫలితాలు ఉండటం లేదు.ప్రతి సంవత్సరం నష్టాలు పెరుగుతుండటం, ఇటీవల బెంగళూరులో మెట్రో ఛార్జీలు 44 శాతం పెరగడంతో హైదరాబాద్ మెట్రో సైతం ఛార్జీల పెంపు కసరత్తు మొదలు పెట్టింది. ప్రస్తుతం కనిష్ఠ ఛార్జీ రూ.10. గరిష్ఠంగా ఛారీలు రూ.60 ఉన్నాయి. దీనిపై ఎంత పెంచితే వినియోగదారులు భరించగలుగుతారు? ఎప్పుడు పెంచాలి? మొదట పెంచి ఆ తర్వాత తగ్గించాలా? ఇలా పలు కోణాల్లో మెట్రో సంస్థ యోచిస్తోంది. ఇప్పటికే రూ.59తో ఉన్న హాలిడే సేవర్ కార్డును రద్దు కూడా చేసింది.

## దేశవ్యాప్తంగా ప్రశాంతంగా నీట్-2025 పరీక్ష

నిర్వహించింది. ఈ ఏడాది సుమారు 20.8 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరైనట్లు %చీూ% వర్గాలు వెల్లడించాయి. పరీక్షను అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు %చీూ% ఈసారి సమగ్ర విధానాన్ని అనుసరించింది. కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఒక కేంద్రీకృత కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, రక్షణ, హెూం శాఖ, ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖలకు చెందిన అధికారులు ఈ కంట్రోల్ రూమ్ నుంచి క్షేత్రస్థాయిలో పరీక్షల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించారు.నిర్వహణా సంసిద్ధతను పరీక్షించేందుకు మే 3న అన్ని కేంద్రాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. మొబైల్ సిగ్నల్ జ్యామర్ల పనితీరు, బయోమెట్రిక్ హాజరు నమోదు, తనిఖీల కోసం అవసరమైన సిబ్బంది లభ్యత వంటి అంశాలను ఈ డ్రిల్స్‌లో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. లాజిస్టిక్స్, భద్రతా పరమైన అంశాలను సులభతరం చేసేందుకు చాలా వరకు కేంద్రాలను ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ సంస్థల్లోనే ఏర్పాటు చేశారు.వేసవి కాలం, మధ్యాహ్నం పూట పరీక్ష కావడంతో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స, మొబైల్ టాయిలెట్ల వంటి కనీస వసతులను అధికారులు కల్పించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అంబులెన్స్ సేవలను కూడా సిద్ధంగా ఉంచారు.పరీక్షకు సంబంధించి తప్పుడు సమాచారం, మోసపూరిత ప్రచారాలను అరికట్టేందుకు %చీూ% ఏప్రిల్ 26న 'సందేహాస్పద ఫిర్యాదుల రిపోర్టింగ్ పోర్టల్'ను ప్రారంభించింది. దీని ద్వారా సుమారు 2,300 ఫిర్యాదులు అందాయని, వీటి ఆధారంగా తప్పుడు ప్రశ్నపత్రాల లీక్ వార్తలను ప్రచారం చేస్తున్న 106 టెలిగ్రామ్, 16 ఇన్‌స్టాగ్రామ్ ఛానెళ్లను గుర్తించినట్లు %చీూ% తెలిపింది. తదుపరి చర్యల కోసం ఈ వివరాలను ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (%X4జ%)కు నివేదించారు.పరీక్షకు ముందు కేంద్ర విద్యా శాఖ దేశవ్యాప్తంగా జిల్లా మేజిస్ట్రేట్లు, పోలీసు సూపరింటెండెంట్లతో సమన్వయ సమావేశాలు నిర్వహించింది. బహుళ అంచెల తనిఖీలు, పరీక్షా సామగ్రి సురక్షిత రవాణా, పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అక్రమ మార్గాల నివారణ) చట్టం, 2024ను కఠినంగా అమలు చేయడం వంటి చర్యలను చేపట్టారు.ప్రాథమిక సమాచారం ప్రకారం, నీట్ యూజీ 2025 ప్రశ్నపత్రం మధ్యస్థం నుంచి కఠినంగా ఉందని తెలుస్తోంది. ఫిజిక్స్ విభాగం కఠినంగా ఉండగా, బయాలజీ విభాగం చాలా సులభంగా ఉందని, కెమిస్ట్రీ విభాగం కొంచెం కష్టంగా ఉందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ప్రశ్నపత్రంలో అన్ని స్థాయిల ప్రశ్నలు సమతుల్యంగా ఉన్నాయని నిపుణులు భావిస్తున్నారు. పూర్తి స్థాయి విశ్లేషణ త్వరలో వెలువడే అవకాశం ఉంది.పరీక్ష రాసిన రియా అనే విద్యార్థిని మాట్లాడుతూ, "ఈసారి ఫిజిక్స్ చాలా కష్టంగా అనిపించింది. బయాలజీ, కెమిస్ట్రీ పర్వాలేదు. మొత్తం మీద పేపర్ మధ్యస్థం నుంచి కఠినంగా ఉంది, కానీ చాలా లెంగ్తీగా అనిపించింది. నాకు 600 మార్కులకు పైగా వస్తాయని నమ్మకం ఉంది, కానీ ప్రభుత్వ కాలేజీలో సీటు రావడం కష్టమేమో, ప్రైవేట్ కాలేజీలో చేరాల్సి వస్తుందేమో" అని అన్నారు.జాహ్నవి అనే మరో విద్యార్థిని, "ఈసారి 5-6 ప్రశ్నలు ఒకే మాదిరిగా అనిపించాయి. ఇది నా మూడో ప్రయత్నం. ఫిజిక్స్ కష్టంగానే ఉంది, కానీ ఈ సంవత్సరం కటాఫ్ మార్కులు బాగానే ఉంటాయని నేను భావిస్తున్నాను" అని తెలిపారు. నీట్ పరీక్షకు 3 నిమిషాలు ఆలస్యంగా రావడంతో ఓ విద్యార్థిని పరీక్ష రాయలేకపోయింది. ఆమె తల్లి ఎంత బతిమిలాడినా పరీక్ష రాసేందుకు అధికారులు అనుమతించలేదు. తన కుమార్తెను పరీక్ష రాసేందుకు అనుమతించాలని ఎంతగా



ప్రాధేయపడినా అధికారులు అంగీకరించకపోవడంతో విద్యార్థిని తల్లి కన్నీరుమున్నీరయ్యారు. కరీంనగర్‌లోని మహిళల డిగ్రీ, పీజీ కళాశాలలో నీట్ పరీక్ష రాసేందుకు వేములవాడ నుంచి తన తల్లితో విద్యార్థిని బయలుదేరింది. 3 నిమిషాలు ఆలస్యంగా రావడంతో ఓ విద్యార్థిని పరీక్ష రాయలేకపోయింది.ఆమె తల్లి ఎంత బతిమిలాడినా పరీక్ష రాసేందుకు అధికారులు అనుమతించలేదు. తన కుమార్తెను పరీక్ష రాసేందుకు అనుమతించాలని ఎంతగా ప్రాధేయపడినా అధికారులు అంగీకరించకపోవడంతో విద్యార్థిని తల్లి కన్నీరుమున్నీరయ్యారు. కరీంనగర్‌లోని మహిళల డిగ్రీ, పీజీ కళాశాలలో నీట్ పరీక్ష రాసేందుకు వేములవాడ నుంచి తన తల్లితో విద్యార్థిని బయలుదేరింది. మూడు నిమిషాలు ఆలస్యంగా పరీక్ష కేంద్రానికి చేరుకుంది.ఈ విషయాన్ని అక్కడి అధికారులకు చెప్పి బతిమిలాడినా వారు కనికరించలేదు. కూలీ పని చేసి, తన పుస్తెలతాడు పెట్టి లోన్ తీసుకొని తన కుమార్తెను లాంగ్‌టర్మ్ కోచింగ్‌కు పంపించానని ఒక మంచి హెూదాలో చూస్తానని కలలు కన్నానని కానీ దురదృష్టవశాత్తూ ఆ ఆశలన్నీ అడియాశయ్యాయని ఆ తల్లి విలపించిన తీరు కలచి వేసింది.

## జర్నలిస్టుల ఆరోగ్య పథకంపై త్వరలో నిర్ణయం!

### టి యు డబ్ల్యూ జే వినతికి స్పందించిన మంత్రి

సంగారెడ్డి,సాక్ష్యం:
జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను తెలంగాణ స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు (టి యు డబ్ల్యూ జే ఐ జే యు) సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వినతి పత్రం సమర్పించారు. జిల్లా సంఘం అధ్యక్షుడు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మంత్రిని కలిశారు. జర్నలిస్టుల ఆరోగ్య పథకం కొద్ది సంవత్సరాలుగా అమలు



కావడంలేదని ,అందువల్ల అనేకమంది జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర నష్టం జరిగిందని వివరించారు. తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ పిలుపుమేరకు వినతిపత్రం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వారధిగా ఉన్న జర్నలిస్టులకు సరైన వైద్యం అందించాలని అన్నారు. జర్నలిస్టుల్లో చాలా మంది పేద, మధ్య తరగతి వారే ఉన్నారని తెలిపారు. వైద్యం భారంగా మారిందని మంత్రి దృష్టికి తెచ్చారు.అన్ని ఆస్పత్రుల్లో ఆరోగ్య పథకం అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో తమ యూనియన్ రాష్ట్ర నాయకత్వం విన్నవించిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేవలం నిమ్స్ ఆస్పత్రి లో మాత్రమే ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం వల్ల, సకాలంలో సరైన వైద్యం లభించడం లేదని పేర్కొన్నారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు, పది పదిహేను రోజుల్లో హైదరాబాదులో ఒక సమావేశాన్ని నిర్వహిస్తామని, దానికి జర్నలిస్టు యూనియన్ నాయకులతో పాటు ఉద్యోగ సంఘాల నాయకుల ను కూడా పిలిచి చర్చిస్తామని హామీ ఇచ్చారు .రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని మంత్రి రాజ నర్సింహ తెలిపారు.ఈ విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదని అన్నారు. సీనియర్ జర్నలిస్టు పానుగంటి కృష్ణ, ఎన్ టీవీ శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దిక్, రాష్ట్ర హౌసింగ్ కమిటీ సభ్యుడు అన్వర్, దయాళ్, మేఘా రాజ్ నాయక్, ఫోటో జర్నలిస్టులు ఆరిఫ్, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కడవెండి గ్రామ దేవతల పండుగ వేడుకల్లో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
దేవురుప్పల మండలానికి చెందిన కడవెండిగ్రామంలో ఘనంగా నిర్వహించిన గ్రామ దేవతలు గంగాదేవి మరియు కాటమరాజుల పండుగ వేడుకలు ఆదివారం





రోజున ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత ఆధ్వర్యంలో పండుగను సంప్రదాయపూర్వకంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవతల పూజలు జరిపించి ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినాయి. కార్యక్రమంలో పాల్గొన్న ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,ఇలాంటి పండుగలు మన సంప్రదాయాలను పదిలంగా కాపాడుతాయి. గ్రామస్తుల ఐక్యతను, సంస్కృతిని ప్రతిబింబించే ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది అని తెలిపారు.. అలాగే, వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గారి నాయకత్వంలో గ్రామ అభివృద్ధి కోసం తాము కట్టుబడి ఉన్నామని, రహదారులు, తాగునీటి సమస్యలు, విద్యా, ఆరోగ్య రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలుతీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న వారు, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం గ్రామస్తులు ఝాన్సి రాజేందర్ రెడ్డి గారికి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి సన్మానించారు.

## దివి నుంచి భువికి గంగను రప్పించిన మహర్షి భగీరథ మహర్షి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి, సాక్ష్యం న్యూస్, 4 మే:
భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ఆదివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బీసీ సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కఠోరమైన



దీక్షతో దివి నుంచి భువికి గంగను రప్పించిన భగీరథ మహర్షి జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధిస్తే.. వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారని కలెక్టర్ అన్నారు.భగీరథుడు, కష్టపడి ఏదైనా సాధించగల మనిషి. ఆయనను ఆదర్శంగా తీసుకుని, మనం కూడా కఠోర శ్రమ చేసి లక్ష్యసాధన చేయాలి. ఆయన దీక్ష, సహనం, పట్టుదల మనందరికీ భగీరథుడిని ఆదర్శంగా తీసుకుని, మనం కఠోర శ్రమ చేసి, పట్టుదల కలిగి, మన లక్ష్యాలను సాధిద్దాం అని వివరించారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం, బీసీ సంఘం నాయకులు పోచమ్మల నగేష్, జిల్లా కార్యదర్శి మార్కు నగేష్ సగర, రాష్ట్ర కార్యదర్శి మార్క్ దత్తాత్రి సగర, సంఘ నాయకులు సిద్ధి రాములు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## తెల్ల దొరలను ఎదురొడ్డి నిలిచిన ధీశాలి ఓబన్న

రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే జాతీయ కులగణన

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఆదర్శం

వడ్డెర కులస్తులకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తాం

వడ్డెర కులస్తుల స్మశాన వాటికకు, కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి

వడ్డెర కులస్తులు చేసిన సహాయం మరిచిపోలేను

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

కోదాడ మే 4 (సాక్ష్యం):
తెల్లదొరలను ఎదురొడ్డి నిలిచిన తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని



బస్టాండ్ ఎదురుగా వడ్డెర కులస్తులు ఏర్పాటుచేసిన వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉ ందన్నారు సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు తమ నాయకుడు రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే నేడు కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో కులగనన కు ఆమోదముద్ర వేసింది అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లపై శాసనసభలో మొట్టమొదటిసారిగా చర్చించింది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ విషయంలో దేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు తాను బీసీ సబ్ కమిటీ చైర్మన్గా బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేశానన్నారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం తనకు చేసిన సహాయం మర్చిపోలేనని గుర్తు చేసుకున్నారు కోదాడలో వడ్డెర కులస్తుల స్మశాన వాటికకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు తప్పకుండా వడ్డెర కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఓబన్న విగ్రహం కోదాడలో ఏర్పాటు చేయడం అభినందనీయమని విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన నాయకులు ఒంటి పులి గోపయ్య ఒంటి పులి వెంకటేష్లను అభినందించారు ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు



ఎమ్మెల్సీ ఏసు రత్నం ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరీ పేటి జైపాల్, వడ్డెర సంఘం జాతీయ నాయకులు కృష్ణయ్య రాష్ట్ర నాయకులు ఒంటి పులి గోపయ్య ఒంటి పులి వెంకటేష్ నాయకులు ఒంటి పులి శీను బత్తుల ఉపేందర్ చింతల నాగేశ్వరరావు లింగయ్య బండ్ల దాసు, చింతల నాగేశ్వరరావు తదితరులున్నారు.

## నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

పటిష్ట భద్రత నడుమ నీట్ పరీక్ష నిర్వహణ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 4 మే:**
ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో నీట్ పరీక్షల నిర్వహించనున్నట్లు తెలిపారు. డిగ్రీ కళాశాలలో 366 మహిళా అభ్యర్థులు, 121 మంది పురుష అభ్యర్థులు మొత్తం -487 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు.
ఏ విధమైన పేపర్ లీకేజీ గానీ, మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా నీట్ పరీక్ష పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులను రెండంచల నిశిత తనిఖీ తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. విద్యుత్ అతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు



సూచించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ఫోటో క్యాప్చరింగ్ చేపట్టుకున్నట్లు చెప్పారు ఈ విధంగా చేయడం వల్ల ఒకరి బదులు వేరొకరు పరీక్ష రాయడానికి వీలుండదన్నారు. వేడి దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలతో పాటు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. అత్యవసర సేవలకు గాను అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. అభ్యర్థులకు చల్లటి మంచినీరు అందించాలన్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించరని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ఆర్టీసీ నేతలతో చర్చలకు సిద్ధం

మొదటిపేజీ తరువాయి..
ఆర్టీసీ మనందరిది, మన సంస్థను మనమే కాపాడుకోవాలని అన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. 10 సంవత్సరాలుగా ఆర్టీసీ నిర్వీర్యం అయిపోయి ఇప్పుడిప్పుడే లాభాల బాటలో నడుస్తుందన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇబ్బందికర పరిస్థితులు కలిగే విధంగా చేయవద్దని విజ్ఞప్తి చేశారు.



## ఎల్లమ్మ తల్లి మరియు కంఠ మహేశ్వర స్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్.
జనగామ జిల్లా కొడకండ్ల మండల పరిధిలోని చేరువుముందు తండాలో గ్రామ దేవత ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు, అలాగే మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠ మహేశ్వర స్వామి వారి వార్షిక పండుగలు అత్యంత ఆదివారం రోజున వైభవంగానిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇలాంటి పండుగలు మన భౌతిక అభివృద్ధికీ, ఆధ్యాత్మిక శాంతికీమూలస్తంభాలవంటివి. గ్రామ దేవతల పూజల ద్వారా మన ఆచారవ్యవస్థ,సంస్కృతి నిలిచిపోతుంది. సమాజంలో ఐక్యత, సౌభ్రాత్రతకు ఇవి దోహదపడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామాభివృద్ధిపై దృష్టిసారించారని వెల్లడించారు.తండాలలో తాగునీరు,విద్య, ఆరోగ్య రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలియజేశారు. గౌడ కులస్తుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గ్రామస్థులకు పూర్తిగా అందుబాటులోకి వచ్చేలా చొరవ తీసుకుంటానన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో మహిళలు, యువత, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు మరియు పూజారులు శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారికి సన్మానం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి, సాక్ష్యం న్యూస్, 4 మే:
కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత ఎంపీడీవో ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం సేకరణ, ట్యాబ్ ఎంట్రీలు . ఐకేపీ, కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి దాకా సేకరించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.



ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం సేకరించిన వెంటనే వాటి వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేయాలని కలెక్టర్. సూచించారు. నాణ్యతా ప్రమాణాలు మేరకు ధాన్యం తీసుకువచ్చిన రైతుల నుంచి నిబంధనల ప్రకారం తూకం వేయాలని ఆదేశించారు. ధాన్యం డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో పడేలా చూడాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐకేపీ, డీసీఎంఎస్, ప్యాక్స్, ఆద్వర్యంలో ఇప్పటి దాకా 2715 మంది రైతుల నుంచి 53,602 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. మొత్తం రూ. 28కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో వేశామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

మెదక్ జిల్లా ప్రతినిధి, సాక్ష్యం న్యూస్, 4మే:
ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, ఓపీ రిజిస్టర్



లను, ఔషధాల నిల్వల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజల వైద్య సేవల నిమిత్తం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తారని ప్రజలకు వైద్యులు, నర్సులు ప్రతిరోజూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వేసవి దృష్ట్యా దవాఖానాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు.సాధారణ ప్రసవాలను మరింతగా పెంచాలని, ఆరోగ్య కేంద్రంలో, అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా విస్తృత అవగాహన కల్పించాలని,అన్నారు. ఈ పరిశీలనలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి లోయలో పడ్డ ఆర్మీ ట్రక్కు

జమ్ము కశ్మీర్‌లోని రాంబన్ జిల్లాలో సైనిక వాహనం అదుపుతప్పి లోయలో పడింది. ఈ దుర్ఘటనలో వాహనంలో ఉన్న ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన సైనికులను అమిత్ కుమార్, సుజీత్ కుమార్, మన్ బహదూర్‌గా గుర్తించారు. ఆర్మీ వాహనం పడిన లోయ ఏకంగా 700 అడుగుల లోతు ఉండటం ప్రమాద తీవ్రతను తెలియజేస్తోంది. ప్రమాద స్థలిలో సైనికుల మృతదేహాలతో పాటు వారికి సంబంధించిన కొన్ని వస్తువులు కొన్ని పత్రాలు దొరికినట్లు సమాచారం. జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న సైనిక వాహన శ్రేణిలో ఆ వాహనం ఒక భాగమని సైనిక వర్గాలు తెలిపాయి. బ్యాటరీ చష్మా ప్రాంతంలో వాహనం లోయలో పడింది. వెంటనే అక్కడకు చేరుకున్న సైన్యం, జమ్ముకశ్మీర్ పోలీసులు, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. కాన్వాయ్‌లో భాగమైన ఆర్మీ వాహన డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్ల ప్రమాదం జరిగింది. వాహనంలో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు. దురదృష్టవశాత్తు వారు ముగ్గురూ మరణించారు. పోలీసు బృందం, %ు=%, ఆర్మీ, %జ=ాఖీ% బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని చర్యలు నిర్వహించాయి. మృతదేహాలను వెలికితీసి పైకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాం.

## చదువుల తల్లికి ఘనసత్కారం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :
తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల వెలువరించిన పదో తరగతి ఫలితాలలో జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామానికి చెందిన నర్సింగ రమేష్ రజిత గార్ల పెద్ద కుమార్తె రిషిత (మోడల్ స్కూల్) 566/600 మార్కులు సాధించి లింగాల ఘనపూర్ మండలం లో ప్రథమ స్థానంలో నిలవడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా నాయకులు దామెర నాగరాజు మరియు రామచంద్రం గారు వారిని అభినందించి ఇంకా చదువుల విషయంలో మరింత ముందుకు వెళ్లాలని జీవితంలో అత్యున్నత స్థానాన్ని అధిరోహించి గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి కో%శ%ద్ర ప్రవీణ్ మాట్లాడుతూ నెల్లుట్ల గ్రామానికి చెందిన నర్సింగ రిషిత మండలంలో ప్రథమ స్థానంలో నిలవడం గొప్ప విషయం అని మరియు తను ప్రణాళిక బద్ధంగా చదవడంతో మండలంలోని టాపర్గా నిలిచి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని వారిని



అభినందించారు.మరియు పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమైందని ఈ సందర్భంగా రిషిత తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మంచిగా గైడ్ చేయడంతోనే ఇటువంటి ఉన్నతమైన ఫలితాలను సాధించగలిగారని ఈ సందర్భంగా వారికి మరియు విద్యార్థినికి ఆదివారం రోజున శాలువాతో సత్కరించి స్వీట్లు పంచి అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సాయి కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయకులు తుపాకుల వెంకటేశం , ఎర్ర శ్రీనివాస్ నల్ల అజయ్ గారు, దామెర నవీన్ , ప్రముఖులు పాల్గొన్నారు.

## రష్యా ఫైటర్ జెట్ కూల్చివేసిన ఉక్రెయిన్

మొదటిపేజీ తరువాయి..

మానవ సహిత యుద్ధ విమానాన్ని కూల్చివేయడం ఇదే తొలిసారని కీవ్ వర్గాలు పేర్కొన్నాయి.జీయూఆర్ కథనం ప్రకారం.. ఈ ఆపరేషన్‌ను వారి ప్రత్యేక విభాగం 'గ్రూప్ 13' శుక్రవారం నల్ల సముద్రంలో విజయవంతంగా నిర్వహించింది. రష్యాకు చెందిన ప్రధాన ఓడరేవు నగరం నోవోరోసిస్క్‌కు పశ్చిమాన సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇటీవల ఉక్రెయిన్ ఎక్కువగా ఉపయోగిస్తున్న 'మగురా వీ5' రకం సముద్ర డ్రోన్‌పై అమర్చిన క్షిపణి ద్వారా ఈ దాడి చేసినట్టు జీయూఆర్ వివరించింది. ఈ ప్రకటనతో పాటు ఉక్రెయిన్ అధికారులు ఒక వీడియోను కూడా విడుదల చేశారు, అయితే ఆ ఫుటేజ్ ప్రామాణికత ఇంకా స్వతంత్రంగా ధ్రువీకరించలేదు.ఉక్రెయిన్ భద్రతా సేవ (ఎస్బీయూ), ఇతర సాయుధ దాడికి దిగాయి. రష్యా డ్రోన్లను ఉక్రెయిన్ గగనతల రక్షణ వ్యవస్థలు అడ్డగించినప్పటికీ, వాటి శకలాలు నగరంపై పడటంతో కనీసం రెండు జిల్లాల్లో నష్టం వాటిల్లింది. కొన్ని నివాస భవనాలు, పార్క్ చేసిన వాహనాల్లో మంటలు చెలరేగినట్లు అధికారులు వెల్లడించారు. కాగా రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా రష్యా ఏటా 'విక్టరీ డే' ను ఘనంగా నిర్వహిస్తుంది. ఈ ఏడాది ఈ నెల 9న విక్టరీ డే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ వేడుకకు దేశవిదేశాల నుంచి ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్ స్కీ తాజాగా ఓ హెచ్చరిక జారీ చేశారు. విక్టరీ డే వేడుకల కోసం రష్యా వెళ్లే విదేశీ ప్రముఖుల ప్రాణాలకు హామీ ఇవ్వలేమని వార్నింగ్ ఇచ్చారు. అతిథులకు రక్షణ కల్పించే బాధ్యత




దళాల విభాగాలతో సమన్వయం చేసుకుని ఈ ఆపరేషన్ చేపట్టినట్లు జీయూఆర్ తెలిపింది. కూల్చివేసిన విమానం రష్యాకు చెందిన ఎస్‌యూ-30 రకం అని, దీని విలువ సుమారు 50 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 415 కోట్లు) ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ విమానం 'గాలిలోనే మంటల్లో చిక్కుకుని సముద్రంలో కూలిపోయింది' అని ఉక్రెయిన్ వర్గాలు పేర్కొన్నాయి.

ఈ సంఘటనపై రష్యా రక్షణ మంత్రిత్వశాఖ నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక స్పందన వెలువడలేదు. అయితే, ఈ ప్రకటన వెలువడటానికి ముందు నోవోరోసిస్క్ నగరంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి జరిగిందని, ఒక ధాన్యం టెర్మినల్, కొన్ని నివాస భవనాలు దెబ్బతిన్నాయని నగర మేయర్ ప్రకటించారు. ఈ దాడిలో ఐదుగురు గాయపడినట్టు స్థానిక అధికారులు తెలిపారు. నగరంలో అత్యవసర పరిస్థితి విధించారు.మరోవైపు, ఉక్రెయిన్ ఈ ప్రకటన చేసిన కొన్ని గంటల వ్యవధిలోనే రష్యా బలగాలు ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై డ్రోన్లతో ప్రతీకార రష్యాదే కాబట్టి ఒకవేళ ఎవరికైనా ఏదైనా జరిగితే తమకు బాధ్యత లేదని తేల్చిచెప్పారు.రష్యా, ఉక్రెయిన్ ల మధ్య మూడేళ్లుగా యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. రెండు దేశాల్లో నిరంతరం బాంబులు పేలుతున్నాయి. భారీ విధ్వంసం జరుగుతోంది. వైమానిక దాడులు, డ్రోన్ అటాక్ లు సాధారణంగా మారాయి. ఈ క్రమంలో విక్టరీ డే వేడుకల కోసం రష్యా కాల్పుల విరమణకు ప్రతిపాదన చేసింది. మూడు రోజుల పాటు కాల్పులు, బాంబు దాడులు ఆపేద్దామని ఉక్రెయిన్ కు సూచించింది. అయితే, ఈ ప్రతిపాదనను జెలెన్ స్కీ తోసిపుచ్చారు. అమెరికా చెప్పినట్లు నెల రోజుల పాటు కాల్పుల విరమణకు తాము సిద్ధమని చెప్పారు.అంతే కానీ రెండు రోజులు, మూడు రోజులు కాల్పులు ఆపేద్దామంటే ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు. తాజాగా ఈ బెదిరింపులపై రష్యా స్పదించింది. 'కవ్వింపులు వాస్తవంలోకి మారితే.. మే 10న కీవ్‌లో ఎవరూ ఉదయాన్ని చూడలేరు' అని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ తెలిపారు.

## రేషన్ కార్డు పెండింగ్ దరఖాస్తులకు లైన్ క్లియర్!

### మీ పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల చేర్పు మొదలు

రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి తెలంగాణప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎన్ని ఏళ్ల నుంచి రేషన్ కార్డుల కోసం చేస్తున్న నిరీక్షణకు మోక్షం లభించనుంది. మీ పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యులను చేర్చే ప్రక్రియ మొదలైంది. ఇప్పటివరకూ రేషన్ కార్డుల్లో అవసరం లేని సభ్యులను తొలగించడం కొసాగుతుండగా, తాజాగా కొత్త సభ్యులను చేర్చేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాంతో తెలంగాణ పౌరసరఫరాల శాఖ రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల చేరిక కోసం దరఖాస్తులను పరిశీలించి ఆమోదిస్తోంది. ఇప్పటివరకు రేషన్ కార్డులలో సభ్యులు తొలగింపు కొనసాగుతుండగా, తాజాగా కొత్త సభ్యుల చేరిక ఆప్షన్ కు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాంతో దరఖాస్తులు పరిశీలించి కొత్త సభ్యులను అధికారులు ఆమోదిస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ అయినప్పటికీ, ఏడేళ్ల వయసు దాటిన వారికి మాత్రమే రేషన్ సరుకులు ఇవ్వన్నట్లు తెలుస్తోంది. పెండింగ్ దరఖాస్తులు 20 శాతం మేర పరిష్కరించి వాటికి సైతం మే నెల రేషన్ కోటాను పౌరసరఫరాల శాఖ కేటాయించింది. మిగతా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా పరిశీలించి ఒక్కొక్కటిగా ఆమోదిస్తోంది. తెలంగాణలో 2 కోట్ల 81 లక్షల కుటుంబాలకు దాదాపు 90 లక్షల మేర రేషన్ కార్డులున్నాయి. కానీ రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో, అటు ప్రైవేట్ ఆస్పత్రిలో నూ ఈ కార్డులు లేక ఉచిత వైద్యం సైతం చేయించుకోలేకపో తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక రేషన్ కార్డులపై కదలిక వచ్చింది. రేషన్ కార్డులు జారీలో జాతీయ జరుగుతున్న, దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుందని అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే రేషన్ కార్డులో కొత్త సభ్యుల చివరి కోసం దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. ఉమ్మడి కుటుంబాలు వేరై రెండు మూడు కుటుంబాలుగా విడిపోయిన, కుటుంబంలో కొత్త వ్యక్తి పుట్టినా ప్రత్యేకంగా రేషన్ కార్డులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెబుతున్నప్పటికీ తమకి ఇంకా రేషన్ కార్డులు జారీ కావడం లేదని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలనలో భాగంగా తీసుకున్న దరఖాస్తులు, జనవరి నెలలో గ్రామసభలో వచ్చిన దరఖాస్తులు, ఆపై మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులను పౌరసరఫరాల శాఖ పరిశీలించి ఆమోదిస్తోంది. కొందరు ఒకే రేషన్ కార్డు కోసం మూడు నాలుగు దరఖాస్తులు ఇచ్చినట్లుగా అధికారులు తెలిపారు. అందువల్లే రేషన్ కార్డులు జారీలో జాప్యం జరుగుతోందని చెబుతున్నారు. ఇటీవల ఆమోదం పొందిన రేషన్ కార్డులకు మే నెల కోటా కేటాయించినట్లు అధికారులు తెలిపారు.మధ్యలో ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో ఎన్నికల కోడ్ కారణంగా రేషన్ కార్డుల జారీలో జాప్యం జరుగుతోందని నేతలు చెబుతున్నారు. కానీ ఏడాదిన్నర గడిచినా కొత్త రేషన్ కార్డులు తమ చేతికి మాత్రం రాలేదని ప్రజలు అంటున్నారు. రేషన్ కార్డులను రెండు రకాలుగా జారీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిసిందే.

## ప్రధాని మోదీతో ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ మార్షల్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న సమయంలో ఈ భేటీ ప్రాదాన్యత సంతరించుకుంది. ఈ భేటీ అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ నివాసం నుంచి అమర్‌ప్రీత్ సింగ్ వెళ్లిపోతూ కనిపించారు. ఇండియన్ నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి శనివారం ఢిల్లీలోని తన నివాసంలో ప్రధాని మోదీని కలిశారు. ఒక రోజు తర్వాత ఐఏఎఫ్ చీఫ్‌తో మోదీ నేడు సమావేశం అయ్యారు. ఒప్పందాన్ని కొన్ని రోజుల కిందట నిషేధించింది. పాక్ పౌరులకు భారత్ అన్ని రకాల వీసాలను రద్దు చేయడంతో పాటు వారిని తిరిగి పాక్ పంపించేసింది. వాఘా, అట్టారీ సరిహద్దును సైతం భారత్ మూసివేసి పాక్ పై ఉక్కుపాదం మోపుతోంది.పాకిస్తాన్ రష్యా దౌత్యవేత్త ముహమ్మద్ ఖాలిద్ జమాలి ఇటీవల ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తమపై భారత్ దాడికి పాల్పడితే మాత్నం.. భారతదేశంపై అణుబాంబు దాడి చేస్తామని హెచ్చరించారు. భారత సైన్యానికి రష్యా ఇగ్లా-ఎస్ క్షిపణి!!

పహల్గామ్ దాడి తర్వాత , పాకిస్తాన్‌తో ఉద్రిక్తత మధ్య భారత సైన్యం బలం మరింత పెరిగింది. దీని వెనుక కారణం రష్యా నుండి వచ్చిన ఆయుధం. ఇది శత్రు సైన్యం డ్రోన్లు, యుద్ధ విమానాలను గాల్లోనే నాశనం చేస్తుంది. ఇగ్లా-ఎస్ క్షిపణిని రష్యా నుండి భారత సైన్యానికి అందించారు. పాక్‌పై సైనిక చర్య తప్పదా.. ఇందుకు సన్నాహాలు జరుగుతున్నాయా అంటే తాజా పరిణామాల్ని విశ్లేషిస్తున్న రక్షణరంగ



పహల్గాం ఉగ్రదాడి అనంతరం నెలకొన్న పరిస్థితుల్లో ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశం తర్వాత వీరు ఒక్కొక్కరుగా వెళ్లి భేటీ అయి చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్



జనరల్ అనిల్ చౌహాన్, 3 సేవా అధినేతలు పాల్గొన్నారు.దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాం బైసనర్ లోయలో ఉగ్రదాడి తర్వాత క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ (%జుూ%) సమావేశం జరిగింది. %జజుూ%కు బ్రీఫింగ్‌లో పహల్గాం ఉగ్రదాడికి సరిహద్దు బయట సంబంధాలు బయటపడ్డాయి. ఉగ్రవాదాన్ని పూర్తి స్థాయిలో అణిచివేయడానికి భారతదేశం తీసుకుంటున్న నిర్ణయాలు పాకిస్తాన్ లో ఆందోళన పెంచుతున్నాయి. ఉగ్రవాదులు ప్లాన్ ప్రకారం దాడి చేశారని నివేదికలు చెబుతున్నాయి. పహల్గాంలో ఉగ్రదాడికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవడానికి భారత దేశ త్రివిధ దళాలకు ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. భారత బలగాలు దీనిపై నిర్ణయం తీసుకుని తమ ప్లాన్ ఆచరణలోకి తెస్తాయని ఇటీవల బిహార్ పర్యటనలో ప్రధాని మోదీ పేర్కొన్నారు.తీవ్రవాదులను ప్రోత్సహిస్తున్న.. వారికి ఆర్థిక సహకారం అందిస్తుందన్న పాకిస్తాన్ కు తమ ఉద్దేశాన్ని తెలిపేందుకు భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. తాజాగా పాక్ ఓడలు భారత ఓడరేవుల్లో నిలపకుండా నిషేధం విధించింది. పాక్ నుంచి భారత్‌కు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎలాంటి వస్తువులు దిగుమతి చేసుకోకుండా కేంద్రం నిషేధించింది. పాక్ నుంచి భారత్ కు కార్గో సర్వీస్, ఎయిర్ సర్వీసెస్ సేవలను నిలిపివేశారు. సింధు జలాల నిపుణులు ఔననే అంటున్నారు. యుద్ధం తప్పకపోతే అందుకు పూర్తిగా సిద్ధమైంది భారత్. త్రివిధ దళాల వరుస విన్యాసాలతో పాక్ వెన్నులో వణుకుపుట్టిస్తోంది. అలాగే మే 9న రష్యాలో విక్టరీ పరేడ్‌కి ప్రపంచవ్యాప్తంగా పలు దేశాధినేతలు, సైనిక బలగాలు హాజరవుతున్నాయి. ఆ ఈవెంట్‌కి వెళ్లాల్సిన ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తమ పర్యటనను రద్దు చేసుకున్నారు.ఒకవైపు పాకిస్తాన్ సైన్యం ఆయుధాలు కరువై అల్లాడుతుంటే, మరోవైపు భారత్ మాత్రం ఆయుధాలను సమకూర్చుకుంటోంది. ఈక్రమంలోనే యుద్ధ విమానాలు, చాపర్లు, డ్రోన్లను కూల్చే షార్ట్ రేంజ్ వెపన్స్‌ను మరింత పెంచుకునే ప్రయత్నం చేస్తోంది భారత్. ఈ క్రమంలోనే రష్యా నుండి ఇగ్లా-ఎస్ క్షిపణి భారత సైన్యానికి అందింది. ఇది వైమానిక రక్షణ వ్యవస్థలను సరిహద్దు ప్రాంతాలలో వేగవంతమైన, ఖచ్చితమైన వైమానిక రక్షణ కోసం ప్రత్యేకంగా మోహరిస్తున్నారు. ఇగ్లా-ఎస్ అనేది ఒక %హీూచీ-ూూణూ% అంటే మ్యాన్-పోర్టబుల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్, దీనిని సైనికులు తమ భుజాలపై ఉంచుకుని కాల్చవచ్చు. ఇది ఆకాశంలో స్వల్ప-శ్రేణి లక్ష్యాలను కూల్చి వేసేందుకు ఉపయోగించడం జరుగుతుంది. గత కొన్ని దశాబ్దాలుగా, భారతదేశ సాయుధ దళాలు (సైన్యం, వైమానిక దళం) రష్యాకు చెందిన ఈ ఇగ్లా క్షిపణిని ఉపయోగిస్తున్నాయి. కానీ ఇప్పుడు ఇవి చాలా పాతవి అయ్యాయి. ఈ నేపథ్యంలో అత్యాధునిక అయుధాన్ని భారత్‌కు సమకూర్చుతోంది రష్యా. ఇగ్లా పరిధి 3-4 కిలోమీటర్లు కానీ కొత్త ఇగ్లా-ఎస్ పరిధి ఆరు (6) కిలోమీటర్లు. ఇది వైమానిక రక్షణ వ్యవస్థలో చివరి క్షిపణి. ఇది శత్రు డ్రోన్లు, ఫైటర్ జెట్‌లు, హెలికాప్టర్లు, క్షిపణులను కూల్చివేయగలదు. దాని దాడి తప్పిపోతే శత్రువు దాడి ఖాయం అని భావించవచ్చు. అందుకే దీనిని ఒక ముఖ్యమైన వాయు రక్షణ వ్యవస్థగా పరిగణిస్తారు. రష్యాకు చెందిన రోసోబోరోనెక్స్‌పోర్ట్ కంపెనీ ఇప్పుడు ఈ క్షిపణి వ్యవస్థను భారతదేశంలోనే ఒక భారతీయ కంపెనీతో కలిసి తయారు చేయడానికి సన్నాహాలు చేస్తోంది.భారతదేశ భద్రతా అవసరాలు వేగంగా మారుతున్న తరుణంలో, డ్రోన్ దాడులు, సరిహద్దు వైమానిక ముప్పులను ఎదుర్కోవడానికి సంసిద్ధత అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఇగ్లా-ఎస్ మోహరింపుతో, భారత సైన్యం ఇప్పుడు వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పొందింది. పరిమిత వనరులు ఉన్నప్పటికీ ప్రధాన ముప్పులను నివారించే వ్యూహాలు సాధ్యమయ్యాయి. ఇది డిఫెన్స్ ఇన్ డెప్త్ అంటే లేయర్డ్ సెక్యూరిటీ సిస్టమ్‌ను అమలు చేయడంలో సహాయపడుతుంది. ఈ క్షిపణి వ్యవస్థను మోహరించడం వల్ల పాకిస్తాన్ పశ్చిమ సరిహద్దుపై సైనిక ఒత్తిడి మరింత బలపడింది. ఇది కాకుండా, చైనా డ్రోన్, నిఘా కార్యకలాపాలకు ప్రతిస్పందనగా ఇది ఒక వ్యూహాత్మక అడుగు కూడా.

## పాక్‌కు జల సంక్షోభం!

మొదటిపేజీ తరువాయి..

పాకిస్తాన్ నుండి ముందు నుంచే విమర్శలను ఎదుర్కొంటున్నాం. పాకిస్తాన్ ముందుగా బాగ్లిహార్ డ్యామ్ విషయంలో మధ్యవర్తిత్వం చేయాలని వరల్డ్ బ్యాంకును కోరింది. అయితే కిషన్‌గాంగ్ ప్రాజెక్ట్ రాజకీయ, చట్టపరమైన అంశాలతో కూడుకుని ఉంది. ముఖ్యంగా జీలం ఉపనది అయిన నీలం నదిపై దాని ప్రభావం చూపునుంది.సింధు జలాల విషయంలో భారతదేశం చేసిన చర్యకు పాకిస్తాన్ తీవ్రంగా స్పందించింది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ శుక్రవారం మాట్లాడుతూ.. సింధు నదిపై %×ఔ% ఉల్లంఘనగా పరిగణించే ఏదైనా నిర్మాణానికి తాము ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. జియో న్యూస్‌తో ఆసిఫ్ మాట్లాడుతూ.. ఖచ్చితంగా, భారత్ ఏదైనా నిర్మాణాన్ని చేపట్టడానికి ప్రయత్నిస్తే, మేం కచ్చితంగా దానిపై దాడి చేస్తాం." అని వార్నింగ్ ఇచ్చారు. భారత్ చేసే అలాంటి చర్యలను



"ఆక్రమణ"గా ఆయన అభివర్ణించారు."ఆక్రమణ అంటే కేవలం తుపాకులు లేదా బుల్లెట్లు వదలడం మాత్రమే కాదు. చాలా రూపాల్లో దాన్ని చేయవచ్చు. అందులో ఒకటి నీటిని అడ్డుకోవడం లేదా దారి మళ్లించడం. దాని వల్ల మరో ప్రాంతంలో దాహం సమస్య తలెత్తి ప్రజల మరణాలకు దారితీయవచ్చు" అని ఆసిఫ్ అన్నారు. భారత్ ఏదైనా నిర్మించాలని చూస్తే, పాకిస్తాన్ ఆ నిర్మాణాన్ని ధ్వంసం చేస్తుందని గుర్తుంచుకోవాలన్నారు.ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్‌లోని ఒక నివేదిక ప్రకారం.. భారతదేశం ఏకపక్షంగా నీటిని నిలిపివేయడంపై అధికారికంగా దౌత్య నోటీసు జారీ చేయాలని పాకిస్తాన్ భావిస్తోంది. భారతదేశ విదేశాంగ, న్యాయ, జల వనరుల మంత్రిత్వ శాఖల మధ్య సంప్రదింపుల తరువాత ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పాకిస్తాన్ శనివారం అబ్దాలి నుంచి క్షిపణి ప్రయోగం నిర్వహించింది. ఈ క్షిపణి 450 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉన్నట్లు సమాచారం.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. అందులో భాగంగా ఏప్రిల్ 29న ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో పహల్గాం దాడిపై ఎలా స్పందించాలో భారత త్రివిధ దళాలకు తెలుసునన్నారు. భారత బలగాలకు "సంపూర్ణ ఆపరేషనల్ స్వేచ్ఛ" ఉందని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి.

## హైకోర్టు సిట్టింగ్ జడ్జి కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

జస్టిస్ ప్రియదర్శిని భౌతికకాయాన్ని హఫీజ్‌పేటలోని ఆమె నివాసంలో ఉంచారు. అంత్యక్రియలు సోమవారం నాడు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జస్టిస్ ప్రియదర్శిని మృతి పట్ల హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం



తెలిపారు.1995లో న్యాయవాదిగా తన వృత్తిని ప్రారంభించిన జస్టిస్ ప్రియదర్శిని, విశాఖపట్నంలో సివిల్, క్రిమినల్, లేబర్ లా, వైవాహిక వివాదాలకు సంబంధించిన కేసులను వాదించారు. 2008 నవంబర్‌లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా జిల్లా జడ్జిగా ఎంపికై న్యాయ సేవలో చేరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో అదనపు జిల్లా జడ్జిగా సేవలందించారు. అనంతరం పదోన్నతి పొంది, 2022 మార్చి 24న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. సీనియారిటీ ప్రకారం ఆమె 16వ స్థానంలో ఉన్నారు. వచ్చే ఏడాది ఆమె పదవీ విరమణ చేయాల్సి ఉంది.విశాఖపట్నం ఎన్‌బీఎం లా కాలేజీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందిన ఆమె, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి లేబర్ అండ్ ఇండస్ట్రియల్ లాలో ఎల్‌ఎల్‌ఎం పూర్తి చేశారు. అంతకుముందు సోషియాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్‌లలో మాస్టర్స్ డిగ్రీలు కూడా పొందారు. ఆమె తండ్రి మాతురి అప్పారావు వాణిజ్య పన్నుల శాఖ అధికారిగా పనిచేశారు. జస్టిస్ ప్రియదర్శినికి భర్త డాక్టర్ కె. విజయ్ కుమార్, ఇద్దరు కుమారులు నిఖిల్, అఖిల్ ఉన్నారు.

## నేడు రాష్ట్రంలో నితిన్ గడ్కరీ పర్యటన



మొదటిపేజీ తరువాయి..

చేరుకుంటారు. మధ్యాహ్నం 3.30 వరకు కన్హా శాంతివనం విజిట్ చేసి 3.50 కి బీహెచ్‌ఈఎల్ ఇక్రిశాట్ కు చేరుకుంటారు. సాయంత్రం 4 గంటలకు బీహెచ్ఈఎల్ వద్ద నిర్మించిన ఫ్లై ఓవర్ సందర్శించి ప్రారంభిస్తారు. సాయంత్రం 4.30కి అక్కడ నుంచి బయలుదేరి బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి సాయంత్రం 5 గంటలకు అంబర్ పేట్ ఫ్లై ఓవర్ చేరుకొని విజిట్ చేస్తారు. సాయంత్రం 5.30 కి అంబర్ పేట్ ఫ్లై ఓవర్ ప్రారంభిస్తారు. సాయంత్రం 6 గంటలకు అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొంటారు. వర్చువల్ గా పలు జాతీయ రహదారులను ప్రారంభించి జాతికి అంకితం చేయడంతో పాటు మరికొన్నింటికి శంకుస్థాపన చేస్తారు. తిరిగి రాత్రి 7 గంటలకు బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకొని ఢిల్లీ బయలుదేరి వెళ్తారు.

ఆదిలాబాద్ జిల్లా కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ 3 వేల 694 కోట్ల రూపాయల 5 ప్రాజెక్టులను ప్రారంభిస్తారు.

నిర్మల్ %-% ఖానాపూర్ మధ్య 17.79 కిలో మీటర్ల మేర రోడ్డు వెడల్పు పనులు పూర్తి

మంచిర్యాల్-రేపల్లెవాడ మధ్యలో 42 కి.మీ. మేర రూ. 2001 కోట్లతో 4 లేనింగ్ పనులు పూర్తి

రేపల్లె నుంచి మహారాష్ట్ర సరిహద్దు వరకు 52.6 కి.మీ మేర రూ. 1,525 కోట్లతో 4 లేన్ల రోడ్ ప్రారంభోత్సవం

నాగ్ పూర్-హైదరాబాద్ సెక్షన్ లో కద్తాల్ వద్ద రూ. 23.54 కోట్లతో 6 లేన్ అండర్ పాస్

4వ నెంబర్ జాతీయ రహదారిపై నాగ్ పూర్-హైదరాబాద్ సెక్షన్ లో సర్వీస్ రోడ్లు, జంక్షన్ల మార్పు పూర్తి

సాయంత్ర హైదరాబాద్ వచ్చాక ప్రారంభించే ప్రాజెక్టులు ఇవే.

202వ నెంబరు జాతీయ రహదారిపై హైదరాబాద్ లోని అంబర్ పేట 6 నం. జంక్షన్ వద్ద.. 1.47 కిలోమీటర్ల మేర రూ. 415 కోట్లతో నిర్మించిన ఫ్లైఓవర్ కు ప్రారంభోత్సవం

44వ నెంబరు జాతీయ రహదారిపై నాగ్ పూర్-హైదరాబాద్ సెక్షన్ లో 1. ఆరాంఘర్ %-% శంషాబాద్ మధ్యలో 10 కిలోమీటర్ల మేర 6 లేనింగ్ కు భూమిపూజ

44 వ నెంబరు జాతీయ రహదారిపై నాగ్ పూర్ %-% హైదరాబాద్ సెక్షన్ లో మెదక్ జిల్లా రెడ్డిపల్లి జంక్షన్ వద్ద.. 6లేన్ అండర్ పాస్, సర్వీస్ రోడ్డును ప్రారంభోత్సవం

44 వ నెంబరు జాతీయ రహదారిపై నాగ్పూర్ %-% హైదరాబాద్ సెక్షన్లో మెదక్ జిల్లా జాప్తిశివనూర్ గ్రామం వద్ద నిర్మించిన అండర్ పాస్, సర్వీస్ రోడ్డు ప్రారంభోత్సవం

44 వ నెంబరు జాతీయ రహదారిపై నాగ్పూర్ %-% హైదరాబాద్ సెక్షన్లో మెదక్ జిల్లా.. గోల్డెన్ ధాబా %% జంక్షన్ వద్ద 6లేన్ అండర్ పాస్ ప్రారంభోత్సవం

44 వ నెంబరు జాతీయ రహదారి పై నాగ్పూర్ %-% హైదరాబాద్ సెక్షన్లో కామారెడ్డి జిల్లా.. టెక్రియాల్, పొందుర్తి %శ% రోడ్స్ వద్ద.. అండర్ పాస్ పనులు పూర్తయ్యాయి. వీటికి కూడా ప్రారంభోత్సవాలు

44 వ నెంబరు జాతీయ రహదారిపై నాగ్పూర్ %-% హైదరాబాద్ సెక్షన్ కామారెడ్డి జిల్లా.. పద్మాజివాడ జంక్షన్ వద్ద అండర్ పాస్, స్లిప్ రోడ్డుకు ప్రారంభోత్సవం

163 నెంబరు జాతీయ రహదారిపై.. హైదరాబాద్ %-% వరంగల్ సెక్షన్ లో.. ఆలేరు-జీడికల్ %శ% రోడ్స్ వద్ద.. 6లేన్ అండర్ పాస్ ప్రారంభోత్సవం

9. 65వ నెంబరు జాతీయ రహదారిపై హైదరాబాద్ లోని %దీఎజుూ% జంక్షన్ వద్ద రూ.172.56 కోట్లతో నిర్మించిన ఫ్లైఓవర్ కు ప్రారంభోత్సవం

మరో 657 కోట్ల రూపాయల విలువైన 21 కిలో మీటర్ల అభివృద్ధి గల 7 ప్రాజెక్టలకు వర్చువల్ గా నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేయనున్నారు.

## దేశాన్ని నాశనం చేయాలనుకునే వారికి బుద్ధి చెబుతాం

**దేశ సరిహద్దులు, సైనికులను కాపాడటం రక్షణ నాబాధ్యత**

**రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి**

భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని నాశనం చేయాలనుకునే వారికి తగిన రీతిలో బుద్ధి చెబుతామని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం రక్షణ మంత్రిగా తన బాధ్యత అన్నారు. ఢిల్లీలో జరిగిన సనాతన సంస్కృతి జాగరణ్ మహోత్సవంలో పాల్గొన్న ఆయన భారత్ శక్తి దాని సాయుధ దళాలల్లోనే కాదని, దేశ సంస్కృతి, ఆధ్యాత్మికతలో కూడా ఉందన్నారు. ఆర్థికంగా, సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా బలంగా మారినప్పుడే వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించిన వాళ్లమవుతామన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పని తీరు, పట్టుదల గురించి అందరికీ తెలుసన్న రాజ్‌నాథ్, ఆయన నాయకత్వంలో ప్రజలు కోరుకున్నది కచ్చితంగా జరిగి తీరుతుందని తాను హామీ ఇస్తున్నానన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్- పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు, పాక్‌పై ప్రతీకార చర్యలను కేంద్రం పరిశీలిస్తున్న వేళ రాజ్‌నాథ్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. మన వీర సైనికులు ఎల్లప్పుడూ దేశ భౌతిక స్వరూపాన్ని కాపాడుతుంటే, రుషులు, జ్ఞానులు దేశ ఆధ్యాత్మిక రూపాన్ని పరిరక్షిస్తున్నారు. ఒక వైపు మన సైనికులు యుద్ధ భూమిపై పోరాడుతుంటే, సాధువులు జీవన భూమిపై పోరాడుతున్నారు. దేశ సరిహద్దుల భద్రతతో పాటు సైనికులను కాపాడటం నా బాధ్యత. దేశంపై దాడికి ప్రయత్నించేవారికి



తగిన రీతిలో బదులివ్వడం నా విధి. మీకు మన ప్రధాని గురించి బాగా తెలుసు. ఆయన వర్కింగ్ స్టైలేంటో, పట్టుదల ఏంటో తెలుసు. ఆయన సారథ్యంలో మీరు కోరుకున్నది కచ్చితంగా జరుగుతుందని మీకు హామీ ఇస్తున్నా. భారత్ శక్తి సాయుధ దళాల్లోనే కాదు. దాని సంస్కృతి, ఆధ్యాత్మికతలోనూ ఉందని అన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో హిందూ పర్యాటకులే లక్ష్యంగా పాక్ ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారు. ముష్కరులు సృష్టించిన మారణహోమంలో 26 మంది అసువులు బాసారు. దీనితో భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## "ఆరోమా ది కేఫ్"ను ప్రారంభించిన
# పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** తొర్రూర్ పట్టణంలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించబడిన ఆరోమా ది కేఫ్ ను పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆదివారం రోజు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కేఫ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రాంతీయ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆరోమా ది కేఫ్ వంటి ఆధునిక కేఫ్‌లు గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వినోదానికి, విశ్రాంతికి ఒక మంచి వేదికగా నిలుస్తాయిఅన్నారు. చిన్న స్థాయి పరిశ్రమలు, వ్యాపారాలు ఎదగాలంటే ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు సామాజిక భాగస్వామ్యంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, పట్టణ, మండల, అధ్యక్షులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, కేఫ్ యాజమాన్యం, యువత, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నర్సంపేట మార్కెట్ యార్డ్‌ను
# సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నర్సంపేట మే04(సాక్ష్యం న్యూస్)** ఇటీవల అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గల పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్‌లో అధికారులు, రైతులు తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు రైతులు టార్పాలిన్ కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి, పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ధాన్యం నాణ్యత, రైతుల అవసరాలు, డబ్బు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారుల కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలలో ప్యాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు, తాగునీరును అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, కార్యదర్శి జి.రెడ్డి, తహసీల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా ఉద్యమాలే శరణ్యం
### – ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్




**నర్సంపేట మే4 (సాక్ష్యం న్యూస్ ) :** బిజెపి మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదం అంచున నిలిచిందని భారత రాజ్యాంగ పరిరక్షించి దేశాన్ని కాపాడడానికి, వినాశనకర విధానాలను వ్యతిరేకిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు కార్యకర్తల కృషి చేయాలని ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కార్యదర్శి పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో వచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలను సమీకరించి ఎక్కడికక్కడ పోరాటాలు చేపట్టాలని కోరారు. ఎంసిపిఐ(యు నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి నియంతృత్వ పోకడలతో మతం పేరుతో రాజకీయాలు చేస్తూ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజలపై భారాలు వేస్తున్నారని నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని దేశభద్రతను ప్రజలను కాపాడడం విఫలం చెబుతున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే పహెల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల దాడి అని అలాగే వ్యవసాయక దేశాన్ని కార్పొరేట్ దోపిడీ దేశంగా మార్చి వేశారని రైతుల కూలీల కార్మిక హక్కులు కాల రాశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో బిజెపి మోడీ పాలన నుంచి దేశాన్ని కాపాడడానికి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని ఎక్కడికి అక్కడ ఆందోళనలు చేపట్టాలని కోరారు. అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంభ బాబురావు నాగెల్లి కొంరయ్య డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం గాజుల వెంకటయ్య ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మాసుక్ ఏఐఎఫ్డిఎస్ జిల్లా నాయకుడు మార్త నాగరాజు లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలభిషేకం



**ఖానాపురం మే4 ( సాక్ష్యం న్యూస్ ) :** దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర మంత్రిమండలి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని హర్షిస్తూ బీజేపీ ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్‌హొ అద్వర్యంలో ప్రధానిహొ మోడీ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీహొమండల అధ్యక్షులు రాధారపు అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జనగణన, కులగణన చేపడతామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని, కులగణనతో దేశంలోని అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. హొ కేంద్రం నిర్ణయానికి ప్రజలు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ మాత్రం ఈ విజయం తమదే అంటూ గొప్పులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. 60 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కులగణన ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణన, జనగణనలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉండే భారతీయులందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కలకోటి సహదేవ్ అనబత్తుల విజయ్‌హొఉపాధ్యక్షులు మండవ నరేష్ కోడిమ్యాల యాకస్వామి మండల కోశాధికారి మండవ కనకదుర్గ సామామల్లారెడ్డి లింగాబత్తుల యకస్వామి నార్లపురం పాపయ్యహొకోయేటి శ్యామ్ షేక్ ఖలీల్ బానోత్ అనిల్ నరగొని సాయి తదితరులు పాల్గొన్నారు.

#### రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన
# హామీల అమలు కోసం మే 19న 48గంటల దీక్ష

**ఎన్పిఆర్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్**

**రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం, స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటాలు ఉధృతం చేస్తామని వికలాంగులు ఆత్మగౌరవం, హక్కులసాధన కోసం ఉద్యమించాలని ఎన్పిఆర్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ పిలుపునిచ్చారు**




**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ పట్టణంలోని దుర్గమ్మ గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్పిఆర్డి జనగామ జిల్లా కమిటీ సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని సంఘం జిల్లా కమిటీ సభ్యులతో సంతకాల సేకరణ ప్రారంభించారు. ఆదివారం రోజున బిట్ల గణేష్ మాట్లాడుతూ వికలాంగులకు జాలి, దయ, కరుణ మాకొద్దు, మాహక్కులు మాకు కావాలి అంటూ దేశ వ్యాప్తంగా వికలాంగులను ఐక్యం చేసి పార్లమెంట్ వేదికగా వికలాంగుల సమస్యలను చర్చించి అనేక సమస్యలను పరిష్కారం చేసేందుకు ఎన్పిఆర్డి కృషి చేసిందని అన్నారు. 2016 ఆర్పిడి చట్టం సాధన, అంత్యోదయ రేషన్ కార్డులు, రైల్వేలో సౌకర్యాలు, సామూహిక ప్రాంతాలు అవరోధ రహితంగా మార్చడం, నేషనల్ ఇన్స్టిట్యూట్ విలీనానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి విజయాలు సాధించిందని అన్నారు. మహిళా వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలు చేసిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందుతున్నాయని అన్నారు. వికలాంగుల పెన్షన్ 4వేల నుండి 6వేలకు పెంపుతో పాటు స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ల సాధన కోసం, ఇందిరమ్మ ఇండ్లలో మరియు రాజీవ్ యువకిరణాలు వికలాంగుల సబ్సిడీ రుణాలు తదితర పథకాలలో 5శాతం కేటాయింపు, వికలాంగులకు ప్రత్యేక రేషన్ కార్డులు మంజూరు చేసి 35కిలోల బియ్యం పంపిణి, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టుల భర్తీకి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, జిల్లా కేంద్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, ప్రయివేట్ పరిశ్రమలలో వికలాంగులకు 5శాతం ఉద్యోగాల కేటాయింపు తదితర సమస్యల సాధన కోసం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మే 4నుండి 15వరకు లక్ష సంతకాల సేకరణ నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం ఎన్పిఆర్డి జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మే 19న జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 48గంటల నిరాహార దీక్ష చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్పిఆర్డి జిల్లా కమిటీ సభ్యులు మామిడాల రాజేశ్వరి, పిట్టల కుమార్, మాలోతు రాజ్ కుమార్, మోతె వెంకటమ్మ, భైరగోని మహేష్, రాజు, గోదల ఐలయ్య, జానకి, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాంబండలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

దప్పులు పంపిణీ చేసిన పిఎసిఎస్ చైర్మన్!

చింతల వెంకట్రాంరెడ్డి!





**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పాంబండ గ్రామంలో నూతన అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి పాంబండ గ్రామ దళితులకు డబ్బులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర ఓబన్న విగ్రహ దాత వేముల
# వెంకయ్యను అభినందించిన పలువురు నాయకులు





**కోదాడ మే 4 (సాక్ష్యం)** కోదాడ పట్టణంలోని బస్టాండ్ ముందు ఏర్పాటుచేసిన వడ్డెర ఓ బన్న విగ్రహానికి దాతగా ఒక లక్ష రూపాయలు విరాళాలు అందజేసినందుకు ఆదివారం పలువురు నాయకులు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా దాత వేముల వెంకయ్య మాట్లాడుతూ తమ కులానికి పేరు తెచ్చిన గొప్ప నాయకుడని ఆయన ఆశయ సాధన కోసం కోదాడ పట్టణంలో విగ్రహం ఏర్పాటుకు నా వంతు కృషి చేసినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు

## విద్యార్థులను సన్మానించిన
# క్రిస్టియన్ మైనారిటీ నాయకులు పాస్టర్ యేసయ్య

**కోదాడ మే 4 (సాక్ష్యం)** స్థానిక నయా నగర్ లోని బాప్టిస్ట్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు గొప్ప చదువులు చదువుకొని ప్రయోజకులు కావాలని ప్రార్థించి దీవించారు. ఎల్లప్పుడూ తల్లిదండ్రులకు లోబడి గురువుల మాటలు విని ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు ఉత్తీర్ణైన విద్యార్థులు పాముల కీర్తన, లిస్సీ అలెన్, మోహన్ ప్రియా అభినాయక్, పింకీ, చరణ్. కోదాడ మున్సిపాలిటీ క్రిస్టియన్ సభ్యురాలు జానకి ఏసయ్య బల్లి కొండ కోటయ్య, జగ్గ నాయక్, కానిస్టేబుల్ జాన్, రాంబాబు, మోసెస్, శారా, భాగ్యశీ తబిత, పాల్గొన్నారు.



# కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు




**కోదాడ మే4 (సాక్ష్యం)** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. ఫార్వియా కంపెనీ, చెన్నై ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ప్రాంగణ ఎంపికలో 11 మంది సెలెక్ట్ అయ్యారు. సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం 2.4 లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ సాయిబాబు, గోకులనాథ్, విద్య సాగర్ తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అభినందించడం జరిగింది. ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ ఏజాజ్, రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, అధ్యాపకులను అభినందించడం జరిగింది.

# బీజేపీ మండల కమిటీ పూర్తిస్థాయి నియామకం

**ఖానాపురం మే4(సాక్ష్యం న్యూస్ ) :**బీజేపీ ఖానాపురం మండల కమిటి పూర్తిస్థాయిలో నియమించడం మండల పార్టీ అధ్యక్షులు రాధారపు అశోక్ తెలిపారు. బీజేపీమండల ప్రధాన కార్యదర్శులు కలకోటి సహదేవ్ , అనుబతుల విజయ్ ,మండల ఉపాధ్యక్షులు మండవ నరేష్ ,గోలి అరవింద్ రెడ్డి ,హొకోడిమ్యాల యాకస్వామి ,వేల్పుల చంద్రశేఖర్ ,మండల కార్యదర్శులు గొంది కిరణ్ , అట్టికే సునీత , రాదరపు రమేష్ , బెల్లం శ్రావణి ,మండల కోశాధికారి మండవ కనకదుర్గ లను నియమించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలొహొ లింగబత్తుల యాకస్వామి సామా మల్లారెడ్డి కోయ్యేడి శ్యామ్ , ఖలీల్ నార్లపురం పాపయ్య బానోత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## బండారి గంగాధర్ జన్మదినం సందర్భంగా
# పుస్తె మెట్టలు అందజేయించిన సేవ రత్న అవార్డు గ్రహీత!
### – బండారి గంగాధర్

**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల ప్రముఖ సంఘ సేవకులు సేవరత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ జన్మదినం సందర్భంగా నర్సాపూర్ మండలంలోని చిన్న చింతకుంట గ్రామానికి చెందిన జనుముల సుజాత మల్లేష్ దంపతుల కూతురు లావణ్య (మౌనిక )వివాహానికి పుస్తె మెట్టెలు బహుకరించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడు ప్రముఖ సంఘ సేవకులు జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత హిందూ బిసి మహాసభ ప్రధాన కార్యదర్శి బండారి గంగాధర్ జన్మదినం సందర్భంగా పుస్తె మెట్టలు బహూకరించడం జరిగింది. అలాగే కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనుముల నెల్లూరు, భూమయ్య ,జనుముల గణేష్ , జనుముల చంద్రయ్య ,దుర్గయ్య, ఆంజనేయులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!



సాక్ష్యం న్యూస్,శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని పాంబండ గ్రామంలో నూతన అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పాల్గొన్నారు. అనంతరం తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాంబండ గ్రామస్తులు మరియు ప బ్బామహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో జైబాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న టిజిఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి





సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణం లోని బసవేశ్వర విగ్రహం వద్ద నుండి బయలుదేరి వార్డ్ నెంబర్ 26 12 13 114 315 16 వార్డ్ లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిజిఐఐసి చైర్మన్ డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి సి డి సి చైర్మన్ గడీల రాంరెడ్డి పాల్గొని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల ఈరోజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సోదరులకు, అలాగే మహిళలకు రాజకీయ ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తున్నాయని ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్దన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది క్రిష్ట మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం ఆత్మ కమిటీ డైరెక్టర్లు రాములు గౌడ్ ఆనీస్ సాబేర్ మాజీ కౌన్సిలర్ లు అరుణ్ కుమార్ శంకర్ గౌడ్ గుండు రవి కుమార్ నాగరాజు గౌడ్ రాయిపాడ్ రమేష్ తుల్జరాం సునంద్ రావు బిట్ల ప్రేమ్ కుమార్ తుకారాం కళ్యాణ్ రాజ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాహిళా కార్యకర్తలు మైనారిటీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## మానవత్వం చాటుకున్న కుడితిమహేందర్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 4 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ జిల్లామరిపెడ మున్సిపాలిటీ రహదారిపై అదుపు తప్పి ఆటో బోల్తా పడిన సంఘటనలో. గాయపడిన క్షతగాత్రులను బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుడితి మహేందర్ రెడ్డి వెంటనే 108 సమాచారం అందించి వారిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. తక్షణమే స్పందించి సకాలంలో సహాయం చేసిన కుడితి మహేందర్ రెడ్డి గని బాధిత కుటుంబ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా మెట్టుగూడ శ్రీ ఉమామహేశ్వర సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ శతాబ్ది ఉత్సవాలు

– ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు చేసిన నగర డిప్యూటీ మేయర్ దంపతులు





సికింద్రాబాద్, సాక్ష్యం మే 3 : శ్రీ ఉమా మహేశ్వర సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, మెట్టుగూడ, సికింద్రాబాద్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీ కాలభైరవ స్వామి ప్రణా ప్రతిష్ట, శ్రీ ఆంజనేయ స్వామి, నవగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమాలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శతాబ్ది ఉత్సవాలకు హాజరైనందుకు ఆనందం వ్యక్తం చేస్తూ, దేవాలయం అభివృద్ధికి సహకారం అందించేందుకు తమ తరపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

## చెర్లపల్లి రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్

– మరమ్మతు పనులకు త్వరగా హాజరు కావాలని అధికారులను ఆదేశించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్





సికింద్రాబాద్, సాక్ష్యం మే 4... దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఆకస్మికంగా వీచిన భారీ గాలులు, వర్షం కారణంగా చెర్లపల్లి రైల్వే స్టేషన్‌లో పోర్టికోలో ఫాల్స్ సీలింగ్ పడిపోయిన స్థలాన్ని పరిశీలించారు. ఆయనతో పాటు దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్ర వాల్,దక్షిణ మధ్య రైల్వే చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ సత్య ప్రకాష్, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్ ఉన్నారు. ఈ తనిఖీ సమయంలో ఇతర సీనియర్ రైల్వే సాంకేతిక అధికారులు కూడా ఉ న్నారు. ఈ పర్యటన సందర్భంగా, దక్షిణ మధ్య రైల్వే చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్స్ట్రక్షన్ వింగ్ ప్రిన్సిపల్ హెడ్ శ్రీ సత్య ప్రకాష్ జనరల్ మేనేజర్‌కు నష్టం ఎంతవరకు జరిగిందో మరియు భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉ ండటానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. దీనికి ప్రతిస్పందనగా, ప్రయాణీకుల భద్రతను నిర్ధారించడానికి ప్రధాన ప్రవేశ ద్వారం తెరవడానికి ముందు పోర్టికో యొక్క మిగిలిన ఫాల్స్ సీలింగ్ పై కప్పును యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కఠినమైన ఆదేశాలు ఇచ్చారు. అవసరమైన దిద్దుబాటు మరియు కఠినమైన శిక్షా చర్యలు తీసుకోవడానికి వివరణాత్మక దర్యాప్తు నిర్వహించాలని జైన్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌ను ఆదేశించారు. నిన్నటి సంఘటన సమయంలో, సంబంధిత రైల్వే అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిరక్షించి తద్వారా ప్రయాణీకులకు ఎటువంటి గాయాలు కాకుండా చూసుకున్నారు. స్టేషన్‌కు వచ్చిన ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండటానికి అధికారులు పడిపోయిన పైకప్పు మెటీరియల్‌ను ప్రత్యామ్నాయ ప్రవేశం, నిష్క్రమణ ద్వారా ప్రయాణికులను సముచితంగా నడిపించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, ప్రయాణీకుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని నొక్కి చెప్పారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను తదనుగుణంగా మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు.

# 'ఉపాధి'లో భారీ అవినీతి తిమింగలాలు..?

- 'ఉపాధిహామి' అవినీతిలో రికవరీ నేటికీ " నిల్ "..?
- ఆమ్యమ్యాలతో ఓ జిల్లా అధికారి చర్యలు శూన్యం..?
- ఉపాధిహామీ కాదు..అవినీతికి హామీ పథకం..?
- ఉపాధి హామీలో దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్న వైనం..?
- ఉపాధి హామీ నిధులు హాంఫట్..!
- సోషల్ ఆడిట్ బృందాల కమీషన్లు..?
- అవినీతిపరులతో బేరసారాలు..?
- 4 రకాల నిఘా వ్యవస్థలూ నిర్వీర్యం..?
- టీచర్ పని వద్దని..ఉపాధిహామిన్నే ముద్దు అంటున్న బొచ్చులో అధికారి..?
- ఈ బొచ్చులో అధికారికి సర్వీస్ రిజిస్టర్‌లో 8 సస్పెండ్లు..?
- పంచాయతీ కార్యదర్శులు గ్రూప్స్ కోచింగ్ నిధులు స్వాహా..?
- సిగ్గు..లజ్జ..మరిచిన ఈ బొచ్చుగాడు..కలెక్షన్ బాబుకు బీనామంటా..?
- ఇలాంటి అవినీతి తిమింగలాల పై కన్నెత్తి చూడని ఎసిబి అధికారులు..?
- నకిలీ మేటిలతో " బొచ్చుగాడు" డైలీ కలెక్షన్ వసూలు..?
- ఇన్చార్జికి ప్రతినెల ఐదు ఇవ్వాలంటూ బలవంతంగా వసూళ్ల పర్వం..?



ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పక్క దారి పడుతోంది. ఆంధ్రప్రదేశ్లో పలు చోట్ల ఇప్పటికే మోసాల చిట్టా చాలా సార్లు బయటపడింది. తాజాగా ప్రకాశం జిల్లాలో వెలుగు చూసిన అధికారుల అక్రమ బాగోతం విస్మయానికి గురి చేస్తోంది. దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్న చందంగా అధికారులు వ్యవహరించిన తీరు చర్చానీయాంశమైంది. ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన ప్రభుత్వ అధికారులు దొంగల్లా మారారు. ప్రభుత్వ నిధులను పక్క దారి పట్టించి అందినకాడికి దోచుకున్నారు. ఉపాధి హామీ నిధులను అధికారులు అడ్డగోలుగా బొక్కేసిన వైనం ప్రకాశంజిల్లాలో వెలుగు చూసింది. పనులు పూర్తి చేయకుండానే దొంగ బిల్లులు పెట్టుకుని కోట్లాది రూపాయలు హాంఫట్ అనిపించారు. జిల్లాలో ఉపాధిహామీ పథకంలో నిఘా కొరవడింది. ఎన్ని తప్పులున్నా తనిఖీల్లో కప్పిపుచ్చుతూ సరిపెడుతున్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వమే ఉపాధి సిబ్బందితో తప్పులు చేయించి, దానిని కప్పిపుచ్చుకునేందుకు నిఘా సంస్థలను నిర్వీర్యం చేసిందని ఆరోపిస్తున్నారు. వివరాల్లోకెళ్తే ఉపాధిహామీ పథకం పనుల్లో అవినీతిని నిర్మూలించేందుకు, పారదర్శకత, జవాబుదారితం పెంచేందుకు ఏటా ర్యాండమ్‌గా గ్రామాల్లో థర్డ్ పార్టీ సంస్థలతో ఆడిట్ నిర్వహిస్తారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నాలుగు విభాగాలుగా గ్రీవెన్స్ (ఫిర్యాదులు), ప్రాసెస్ వాయిలేషన్ (నిబంధనల ఉ ల్లంఘన), ఫైనాన్షియల్ డీవియేషన్ (పనుల కొలతల్లో తేడాలు), ఫైనాన్షియల్ మిస్ అప్రోపియేషన్ (నిధుల దుర్వినియోగం) పై స్వీకరిస్తారు. వీటిని పేరాలుగా పేర్కొంటారు. మొత్తం పేరాల నివేదికను ప్రభుత్వ యంత్రాంగానికి డెసిషన్ టేకెన్ రిపోర్టు (డీటీఆర్) రూపంలో అందజేస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 3,22,792పేరాలు అందగా, వీటిలో కేవలం 4,927 పరిష్కరించారు. అంటే 1.89% మాత్రమే క్లోజ్‌చేశారు. ఏటేటా పేరాలు తగ్గకపోగా, పెరగడం గమనార్హం.

**స్థానిక అధికారుల సహకారం లేనిదే..**

ఈ స్థాయిలో అవినీతికి ఆస్కారం లేనందున ఉ న్నతాధికారులు ఇప్పటికైనా లోతుగా విచారించి సంబంధిత అక్రమార్కులందరి పై కఠిన చర్యలు గైకొనాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు కుమ్మక్కై దోచేసిన ప్రజాధనాన్ని రికవరీ చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలు చేపట్టాలని జిల్లాప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**కొనమెరుపు :–** ఈ బొచ్చులో అధికారికి టీచర్ పని వద్దని..ఉపాధిహామిన్నే ముద్దు అంటూ మండల స్థాయిలో ప్రతి పనికి ఒక రేటు కేటాయించి..బినామీ చెంచగలతో, నకిలీ మేటిలతో నిత్యం వసూళ్లు చేసుకుంటూ, యధ్ధేచ్ఛగా దాచుకుంటున్న ఇటువంటి అవినీతి తిమింగలాల పై క్షేత్రస్థాయి అధికారులు కేవలం తొమ్మిదవ సారి సస్పెండ్ చేయగలరే తప్ప.. సర్వీస్ ఫర్ రిమూ చెయ్యలేరు..ఎందుకంటే ఈ బొచ్చులో అధికారి అక్రమంగా వసూలు చేసిన నెలవారి మామూలు ఐదు తీసుకుని ఖద్దర్ నేతలు కొందరు వత్తాసుగా మారారు కాబట్టి ఇటువంటి అవినీతి తిమింగలాలకు అవినీతి సామ్రాజ్యంలో అడ్డు, అదుపు, భయం లేకుండా పోయింది. ఇప్పటికైనా అవినీతి నిరోధక శాఖ అధికారులు స్పందించి ఇటువంటి అడ్డగోలు తిమింగలాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ సామాజిక మేధావులు వాపోతున్నారు

## సంగారెడ్డి జిల్లా మన్నే బంధువుల ఆత్మీయ సమ్మేళనం





సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లా పట్టణం లో నీ పార్వతి బ్యాంకెట్ హాల్ లో జరుపుకోవడం జరిగింది. దీనికి ముఖ్య అతిథి శ్రీ దామోదర్ రాజనర్సింహా ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ మీ వర్గాన్ని చదువు ద్వారా మీ పిల్లలని విద్యావంతులను చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆడపిల్లకి చదువు అనేది చాలా ముఖ్య అని చెప్పడం జరిగింది రాష్ట్ర కమిటీ వారు కూడా హాజరు కావడం జారింది జిల్లా కమిటీ సభ్యులు అధ్యక్షులు మన్నే నారాయణ ప్రధాన కార్య దర్శి మన్నే వెంకట్ సంయుక్త కార్యదర్శి మన్నే శ్రీనివాస్ ఉపాధ్యక్షులు శివకుమాం కోశాధికారి మన్నే ఈశ్వర్ పలుగొనడం జరిగింది వివిధ గ్రామాలనుండి మన్నే కుల సంఘ సభ్యులు పాలుగొనడం జరిగింది. కుమారి మన్నే ఆరాధ్య నాట్యం కు మంత్రి వర్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నాచారంలో బొజ్జ యాదగిరికి ఘన సన్మానం



సికింద్రాబాద్, సాక్ష్యం...నాచారం డివిజన్, ఎర్రకుంట లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు 230వ పూలమాల అలంకరణ కార్యక్రమంలో భాగంగా, ఎర్రకుంట బస్తి పెద్ద మనుషుల సమక్షంలో,దళిత జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాల్లో సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉత్సావాల నిర్వహణ చేసి, బొజ్జ యాదగిరికి దళిత రత్న అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రగుంట బస్తి పెద్దలు, మేడల మల్లికార్జున్ గౌడ్ (కంటెస్టెండ్ కార్పొరేటర్) మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతి ఆధ్వర్యంలో "దళిత రత్న" అవార్డు గ్రహీత బొజ్జ యాదగిరి ని శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉ పాధ్యక్షులు గుండె సంపత్ , బీసీ సంఘ రాష్ట్ర నాయకులు ఎదునూరి సంపత్, డి.ఎస్.జే సీనియర్ నాయకులు గంధమల్ల క్రిష్టయ్య, ఎర్రకుంట దళిత నాయకులు జంగమ%శీ% అశోక్, పెద్దపాటి ప్రభాకర్, గద్ద క్రాంతి, కృష్ణంరాజు, సహదేవ్, పరశురాం, సురేష్, వాసు, ఆశన్న, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

లాలాపేట సాయి నగర్ డబల్ బెడ్ రూమ్

## ఇండ్ల నిర్మాణ సమస్యలను తెలుసుకున్న బిజెపి నాయకులు

– ఇండ్లను పూర్తి చేసి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని కోరిన స్టాలిన్

సికింద్రాబాద్, సాక్ష్యం,మే 3. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తార్నాక డీజిల్‌లోని లాలాపేట్ లోని సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ సమస్యపై కమిటీ అధ్యక్షులు స్టాలిన్ కమిటీలో చర్చించారు. దాన్ని స్పందించిన ప్రభుత్వ అధికారులు, రైల్వే డిపార్ట్మెంట్, వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్, జిహెచ్ఎంసి డిపార్ట్మెంట్, విద్యుత్ డిపార్ట్మెంట్, సంబంధించిన అధికారులు సమస్యకు సంబంధించిన విషయాల సేకరించి తొందరగా పరిష్కారం చేస్తామని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేకల సారంగపాణి, నాగేశ్వర్ రెడ్డి,ప్రభు గుప్తా, వీరన్న, గణేష్ ముదిరాజ్, శ్యాంసుందర్, ఉపేందర్ యాదవ్, సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ బస్తి అధ్యక్షులు కృష్ణ వేణి(స్టాలిన్), బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్, సునీల్ ముదిరాజ్, లక్ష్మమ్మ, బజ్జి, సంజీవ్, రాజమల్లమ్మ, పరశురాం, రవి, గోన, అను, అంజమ్మ, ఇంకా బస్తీ వాసులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



సికింద్రాబాద్, సాక్ష్యం, మే 3.... నాచారంలో అన్నపూర్ణ కాలనీలో ఉన్న బుడగ జంగాల స్మశాన వాటిక అభివృద్ధి కొరకు రూ. 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించినందుకు కార్పొరేటర్ కు బుడగ జంగాల సంఘ పెద్దలు కార్పొరేటర్ శాంతి సాజన్ శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం తొందర్ లోనే స్మశాన వాటిక అభివృద్ధి చేయడానికి రూ. 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. టెండర్ ప్రక్రియ పూర్తి అయింది. ఈ వారంలో పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.నర్సింహ, వి.కిష్టయ్య, ఏ.నరసింహ, కె.శంకర్, లడ్డు, శివ రామ్, టి.కృష్ణ, వి.సుధాకర్,సి.మల్లేష్, కె.రాము, వి.శ్రీకాంత్, ఎ.రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## కొద్దిపాటి వర్షానికే నాచారం డివిజన్లో రోడ్లపై నిలిచిపోయిన నీరు



సికింద్రాబాద్, సాక్ష్యం మే 3 .... శనివారం సాయంత్రం కురిసిన కొద్దిపాటి వర్షానికే నాచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. కాలనివాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రజల అవస్థలు, కష్టాలు తీరట్లేదు. ప్రభుత్వాలు మారిన ప్రతినిధులు ప్రజాసమస్యలపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న తీరు ప్రజలకు కష్టాలను కలిగిస్తుంది అని పలు కాలనివాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి పనులు ప్రారంభించి కాలనీవాసులని ఈ భారీ నుండి కాపాడాలని కాలనీవాసులు కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మురళి, పోతగాని గోపాల్ గౌడ్, మహేష్ యాదవ్,ప్రకాష్ యాదవ్,అజీజ్, అజర్, నాసిమ్, పెంటయ్య, శివ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ పోరులో కోల్‌కతా నైట్ రైడర్స్ విజయం

## ఒక్క పరుగు తేడాతో రాజస్థాన్ రాయల్స్‌పై గెలుపు

ఐపీఎల్‌లో భాగంగా ఆదివారం జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై కోల్‌కతా నైట్‌రైడర్స్ ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది. 207 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ మొదట్లో బాగానే ఆడినప్పటికి, చివరికి వచ్చేసరికి చేతులు ఎత్తేసింది. దీంతో ఆర్ ఆర్ కెప్టెన్ రియాన్ పరాగ్ (95బీ 45 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్స్‌లు) పోరాటం వృథా అయింది. యశస్వి జైస్వాల్ (34బీ 21 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), హెట్‌మయర్ (29బీ 23 బంతుల్లో) ఫర్వాలేదనిపించారు. అయితే వైభవ్ సూర్యవంశీ (4), కునాల్ సింగ్ రాథోడ్ (0), ధ్రువ్ జురెల్ (0), వానిందు హసరంగ (0) ఇలా వచ్చి అలా వెళ్లిపోయి, జట్టు విజయావకాశాలను దెబ్బతీశారు. కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 2, మొయిన్ అలీ 2, హర్షిత్ రాణా 2, వైభవ్ అరోరా ఒక వికెట్ పడగొట్టారు. కాగా, ఐపీఎల్ 18 సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఇది ఆరో విజయం.అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా నైట్‌రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. ఆండ్రీ రస్సెల్ (57లబీ 25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అంగ్‌క్రిష్ రఘువంశీ (44బీ 31 5 ఫోర్లు), రెహ్మానుల్లా గుర్బాజ్ (35బీ 25 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌లు), అజింక్య రహానె (30బీ 24 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు) కూడా పరుగుల వరద పారించారు. చివర్లో రింకు సింగ్ (19లబీ 6 బంతుల్లో) అదరగొట్టాడు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, యుధ్వీర్ సింగ్, మహీశ్ తీక్షణ, రియాన్ పరాగ్ ఒక్కో వికెట్ చెప్పున పడగొట్టారు. కేకేఆర్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్ సునీల్ నరైన్ (11బీ 9 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్)ను యుధ్వీర్ సింగ్ ఔట్ చేశాడు. తర్వాత వచ్చిన గుర్బాజ్, రహానెలు నిలకడగా ఆడారు. గుర్బాజ్‌ను తీక్షణ ఔట్ చేయడంతో (7.3 ఓవర్) 56 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. దీంతో రహానె, రఘువంశీ రిస్కీ షాట్ల జోలికి వెళ్లకుండా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. చివరికి రహానెను పరాగ్ పెవిలియన్‌కు పంపాడు దీంతో 14 ఓవర్లకు కోల్‌కతా 111/3తో నిలిచి తక్కువ స్కోరుకే పరిమితమయ్యేలా కనిపించింది. కానీ ఇక్కడే ఆట కీలక మలుపు తిరిగింది. ఆరంభంలో నెమ్మదిగా ఆడిన రస్సెల్ ఒక్కసారిగా దూకుడు పెంచాడు. ఆకాశ్ మధ్వాల్ బౌలింగ్‌లో వరుసగా 4, 6, 4 బాదేశాడు. ఆర్చర్ వేసిన తర్వాతి ఓవర్‌లో సిక్స్, ఫోర్ కొట్టాడు. తీక్షణ వేసిన 18వ ఓవర్‌లో రస్సెల్ హ్యాట్రిక్ సిక్స్‌లు కొట్టి అర్ధ శతకానికి చేరువయ్యాడు. అయితే



రఘువంశీని ఆర్చర్ వెనక్కి పంపగా, ఆ ఓవర్‌లోనే రస్సెల్ సిక్స్ బాది ఈ సీజన్‌లో తొలి హాఫ్ సెంచరీ (22 బంతుల్లో) నమోదు చేశాడు. ఆకాశ్ వేసిన చివరి ఓవర్‌లో రింకు వరుసగా 4, 6, 6 కొట్టాడు.

కేకేఆర్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓపెనర్ సునీల్ నరైన్ (11బీ 9 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్)ను యుధ్వీర్ సింగ్ ఔట్ చేశాడు. తర్వాత వచ్చిన గుర్బాజ్, రహానెలు నిలకడగా ఆడారు. గుర్బాజ్‌ను తీక్షణ ఔట్ చేయడంతో (7.3 ఓవర్) 56 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. దీంతో రహానె, రఘువంశీ రిస్కీ షాట్ల జోలికి వెళ్లకుండా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. చివరికి రహానెను పరాగ్ పెవిలియన్‌కు పంపాడు దీంతో 14 ఓవర్లకు కోల్‌కతా 111/3తో నిలిచి తక్కువ స్కోరుకే పరిమితమయ్యేలా కనిపించింది. కానీ ఇక్కడే ఆట కీలక మలుపు తిరిగింది. ఆరంభంలో నెమ్మదిగా ఆడిన రస్సెల్ ఒక్కసారిగా దూకుడు పెంచాడు. ఆకాశ్ మధ్వాల్ బౌలింగ్‌లో వరుసగా 4, 6, 4 బాదేశాడు. ఆర్చర్ వేసిన తర్వాతి ఓవర్‌లో సిక్స్, ఫోర్ కొట్టాడు. తీక్షణ వేసిన 18వ ఓవర్‌లో రస్సెల్ హ్యాట్రిక్ సిక్స్‌లు కొట్టి అర్ధ శతకానికి చేరువయ్యాడు. అయితే రఘువంశీని ఆర్చర్ వెనక్కి పంపగా, ఆ ఓవర్‌లోనే రస్సెల్ సిక్స్ బాది ఈ సీజన్‌లో తొలి హాఫ్ సెంచరీ (22 బంతుల్లో) నమోదు చేశాడు. ఆకాశ్ వేసిన చివరి ఓవర్‌లో రింకు వరుసగా 4, 6, 6 కొట్టాడు.



# ప్లేఆఫ్స్‌కు దాదాపుగా పంజాబ్ కింగ్స్..

## లక్నో ప్లేఆఫ్స్ అవకాశాలు దూరం!!

## లక్నో సూపర్‌జియాంట్స్‌పై పంజాబ్ కింగ్స్ విజయం

ఐపీఎల్ 2025 సీజన్ రసవత్తరంగా కొనసాగుతోంది. అద్భుతం చేస్తాయనుకున్న జట్లు ఘోర పరాభవం ఎదుర్కొంటుండగా.. ఏమాత్రం అంచనాలు లేని జట్లు అద్భుత ప్రదర్శన చేస్తున్నాయి. ధర్మశాల వేదికగా జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జియాంట్స్, పంజాబ్ కింగ్స్ తలపడ్డాయి. భారీ స్కోర్ పారిన ఈ మ్యాచ్‌లో లక్నో లక్ష్యం సాధించలేక తడబడడంతో పంజాబ్ కింగ్స్ సునాయాసంగా విజయం సాధించింది. 36 పరుగుల తేడాతో లక్నో సూపర్‌జియాంట్స్‌పై పంజాబ్ కింగ్స్ విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 236 పరుగులు చేసింది. ప్రియాన్ష్ ఆర్య ఒక్క పరుగుకే వికెట్ కోల్పోగా ప్రభుషిమ్రాన్ సింగ్ సంచలన ప్రదర్శన చేశాడు. 48 బంతుల్లో 91 పరుగులు చేసి కొద్దిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. 7 సిక్స్‌లు, 6 ఫోర్లతో చెలరేగి ఆడి ప్రత్యర్థికి భారీ స్కోర్ ఖాయం చేశాడు. జోష్ ఇంగ్లీష్ 30 పరుగులతో రాణించగా.. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ చక్కటి బ్యాటింగ్‌తో 45 పరుగులు చేశాడు. నేహాల్ వదెరా 16, శశాంగ్ సింగ్ 33, స్టొయినిస్ 15 ఇలా జట్టుకు కావాల్సినంత స్కోర్ చేశారు. లక్నో సూపర్‌జియాంట్స్ బౌలింగ్‌లో విఫలమయ్యారు. ఆకాశ్ సింగ్, దిగ్వేష్ రాఠీ రెండేసి వికెట్లు తీయగా.. ప్రిన్స్ యాదవ్ ఒక వికెట్ పడగొట్టాడు.పంజాబ్ కింగ్స్ విధించిన భారీ లక్ష్యాన్ని లక్నో సూపర్ జియాంట్స్ అతికష్టంగా లక్నో సూపర్‌జియాంట్స్ 7 వికెట్లు కోల్పోయి 199 పరుగులు



చేసింది. మిచెల్ మార్ష్ డకౌట్ కాగా.. ఐడెన్ మార్‌క్రమ్ (13) తక్కువ పరుగులు ఇచ్చాడు. నికోలస్ పరాన్ 6 పరుగులు చేయగా.. ఆయుష్ బదౌనీ సంచలన ప్రదర్శన చేశాడు. 50 బంతుల్లో 74 పరుగులు చేసి మరోసారి బ్యాటర్‌గా సత్తా చాటాడు. కెప్టెన్ రిషబ్ పంత్ 18 పరుగులు చేసి అందరినీ నిరాశపరిచాడు. డేవిడ్ మిల్లర్ 11 పరుగులు చేయగా.. ఆవేశ్ ఖాన్ 19 పరుగులు జోడించాడు. బ్యాటర్లు నిలిపిన భారీ లక్ష్యాన్ని పంజాబ్ కింగ్స్ బౌలర్లు కాపాడారు. ప్రత్యర్థిపై బంతులతో విరుచుకుపడ్డారు. అర్ష్‌దీప్ సింగ్ 3 వికెట్లతో సత్తా చాటగా.. అజ్మతుల్లా ఒమర్‌జాయ్, మార్కో జేన్స్ ఒక్కొక్క వికెట్ తీశారు.

## గాయంతో మ్యాక్స్‌వెల్ ఔట్..

### జట్టులోకి మిచెల్ ఓవెన్ ఎంట్రీ!



2025 ఐపీఎల్ నుంచి పంజాబ్ కింగ్స్ స్టార్ ప్లేయర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ వైదొలిగాడు. గాయం కారణంగా మ్యాక్సీ ప్రస్తుత సీజన్ మొత్తానికి దూరం అయ్యాడు. దీంతో జట్టు మేనేజ్‌మెంట్ అతడి రిప్లేస్‌మెంట్ ప్రకటించింది. ఈసారి టైటిలే లక్ష్యంగా బరిలోకి దిగిన పంజాబ్ పక్కా టీ20 స్పెషలిస్ట్‌ను రంగంలోకి దింపింది. మ్యాక్స్‌వెల్ స్థానాన్ని ఆస్ట్రేలియాకే చెందిన మిచెల్ ఓవెన్ భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. మిచెల్ ఓవెన్‌ను రూ.3 కోట్లకు పంజాబ్ జట్టుతో చేరనున్నాడు.'వేలికి గాయం కావడం వల్ల ఐపీఎల్‌లో మిగతా మ్యాచులకు గ్లెన్ మ్యాక్స్‌వెల్ దూరం కానున్నాడు. మ్యాక్సీ స్థానాన్ని ఆల్‌రౌండర్ మిచెల్ ఓవెన్ భర్తీ చేయనున్నాడు. పంజాబ్ జట్టులోకి మిచెల్‌కు స్వాగతం' అని పంజాబ్ అఫీషియల్‌గా ఓ పోస్ట్ షేర్ చేసింది. ప్రస్తుతం మిచెల్ పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో పెషావర్ జాల్మీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. పాక్ సీనియర్ ప్లేయర్ బాబర్ అజామ్ కూడా ఇదే టీమ్‌కు ఆడుతున్నాడు. 23ఏళ్ల మిచెల్ ఓవెన్ టీ20 స్పెషలిస్ట్. 2024- 25 బిగ్‌బాష్‌లో ఓవెన్ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ సీజన్‌లో అతడు 200 స్ట్రైక్‌రేట్‌తో 452 పరుగులు చేశాడు. అలాగే హోబర్ట్ హరికేన్స్ తొలిసారి ఛాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. అలాగే ఆస్ట్రేలియా తరపున ఓవెన్ 34 టీ20ల్లో ప్రాతినిధ్యం వహించాడు. 184.57 స్ట్రైక్ రేట్‌తో 646 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు ఉన్నాయి. అలాగే 49 సిక్స్‌లు బాదడం విశేషం. అటు బౌలింగ్‌లోనూ రాణించిన ఓవెన్ 10 వికెట్లు నేలకూల్చాడు.కాగా, గతేడాది జరిగిన మెగావేలంలో మ్యాక్స్‌వెల్‌ను పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసింది. రూ.4.2 కోట్లకు దక్కించుకుంది. అయితే భారీ అంచనాలతో దిగిన మ్యాక్సీ ఈ సీజన్‌లో ఘోరంగా విఫలమయ్యాడు. ప్రస్తుత సీజన్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన మ్యాక్స్‌వెల్ కేవలం 48 పరుగులే చేశాడు. బౌలింగ్‌లోనూ పెద్దగా ప్రభావం చూపలేదు. 4 వికెట్లు మాత్రమే పడగొట్టాడు.మరోవైపు పంజాబ్ కింగ్స్ ఈ సీజన్‌లో ఆకట్టుకుంటుంది. ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడిన పంజాబ్ ఆరింట్లో నెగ్గింది. ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. దీంతో 13 పాయింట్లతో పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఆదివారం ధర్మశాల వేదికగా లఖ్‌నవూతో తలపడనుంది.



## 'కింగ్' ఖాతాలో మరో రికార్డ్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఈ ఐపీఎల్‌లో అదరగొడుతున్నాడు. సూపర్ ఫామ్ కొనసాగిస్తూ తాజాగా చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో రఫ్ఫాడించాడు. 33 బంతుల్లో 62 పరుగులతో ఈ సీజన్‌లో ఏడోసారి 50o స్కోర్ సాధించాడు. ఈ క్రమంలోనే విరాట్ చరిత్ర సృష్టించాడు. ఒక్క ఇన్నింగ్స్‌తోనే పలు రికార్డులు ఖాతాలో వేసుకున్నాడు. అవేంటంటే?ఈ ఇన్నింగ్స్‌లో విరాట్ 5 ఫోర్లు, 5 సిక్స్‌లు బాదాడు. ఈ క్రమంలోనే ఒకే జట్టు తరఫున 300 సిక్స్‌లు బాదిన తొలి ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. చెన్నై పేసర్ ఖలీల్ అహ్మద్ వేసిన మూడో ఓవర్‌లో రెండు సిక్స్‌లు బాదిన విరాట్ ఈ ఫీట్ అందుకున్నాడు. ఈ నేపథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ తరఫున విరాట్ ఇప్పటివరకు (ఐపీఎల్, ఛాంపియన్స్ లీగ్) 301 సిక్స్‌లు బాది, ఈ మైలురాయి అందుకున్న ఆటగాడిగా నిలిచాడు. ఈ లిస్ట్‌లో యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ 263 సిక్స్‌లు (ఆర్సీబీ) రెండో స్థానంలో ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో చెన్నైపై విరాట్ 1146 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో సింగిల్ ప్రత్యర్థిపై అత్యధిక పరుగులు నమోదు చేసిన ప్లేయర్‌గా విరాట్ రికార్డ్ కొట్టాడు. ఈ లిస్ట్‌లో డేవిడ్ వార్నర్ (1134 పరుగులు %జం% పంజాబ్) రెండో స్థానంలో ఉన్నాడు.



## తొలి ప్లే ఆఫ్ బెర్త్ ఖరారు

### ప్లే ఆఫ్ లో అడుగుపెట్టిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

ఐపీఎల్ 2025 సీజన్ 18 లో 52 మ్యాచ్‌లు పూర్తి కాగా తొలి ప్లే ఆఫ్ బెర్త్ ఖరారైంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ముందుగా బెర్త్ ఖరారు చేసుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై విజయంతో 16 పాయింట్లు సాధించి ప్లే ఆఫ్ చేరింది. ఐపీఎల్ 2025 రసవత్తరంగా సాగుతోంది. అప్పుడే తొలి ప్లే ఆఫ్ జట్టు ఏదో తేలిపోయింది. చెన్నై సూపర్ కింగ్స్‌పై విజయం ద్వారా 16 పాయింట్లు సాధించిన ఆర్సీబీ అందరికంటే ముందు ప్లే ఆఫ్‌కు చేరింది. ఆర్సీబీ ఇప్పటి వరకు 11మ్యాచ్‌లు ఆడి 8 గెలిచి 16 పాయింట్లతో ప్లే ఆఫ్‌కు చేరింది. ఇంకా మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇక ముంబై ఇండియన్స్ జట్టు 11 మ్యాచ్‌లు ఆడగా ఏడింట విజయంతో 14 పాయింట్లతో ఉంది. గుజరాత్ టైటాన్స్ జట్టు 10 మ్యాచ్‌లు ఆడి ఏడింట విజయంతో 14 పాయింట్లు సాధించింది. అంటే ఈ రెండు జట్లు ప్లే ఆఫ్ చేరడం దాదాపు ఖాయం. ఒక్క మ్యాచ్ గెలిస్తే చాలు ప్లే ఆఫ్ బెర్త్ ఈ రెండు జట్లకు ఖరారవుతుంది. ఇక చివరి ప్లే ఆఫ్ బెర్త్ కోసం పంజాబ్ కింగ్స్ వర్సెస్ ఢిల్లీ కేపిటల్స్ మధ్య పోటీ తీవ్రంగా ఉంటుంది. ఈ రెండు జట్లు ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు పూర్తి చేశాయి. ఇంకా నాలుగేసి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. పంజాబ్ జట్టు 13 పాయింట్లతో ఉంటే ఢిల్లీ కేపిటల్స్ జట్టు 12 పాయింట్లతో ఉంది. ఈ రెండు జట్లు మరో రెండు మ్యాచ్‌లు గెలిస్తే చాలు ప్లే ఆఫ్ ఖాయమౌతుంది. పాయింట్లు సమమైతే నెట్ రన్‌రేట్ ఆధారంగా నిర్ణయిస్తారు. ఇక లక్నోసూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లకు కూడా ప్లే ఆఫ్ అవకాశాలు ఇంకా సజీవంగానే ఉన్నాయి. లక్నో జట్టు 10 మ్యాచ్‌లు ఆడి 10 పాయింట్లతో ఉంది. ఇంకా 4 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ జట్టు మూడు గెలిస్తే ప్లే ఆఫ్ అర్హత సాధిస్తుంది. ఇక డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు 10 మ్యాచ్‌లు ఆడగా 9 పాయింట్లు సాధించింది. ఇంకా నాలుగు మ్యాచ్‌లు తప్పక గెలవాల్సి ఉంటుంది. అప్పుడే ఈ జట్టుకు ప్లే ఆఫ్ అవకాశాలు ఉంటాయి. ఇక అన్ని జట్ల కంటే ముందు ప్లే ఆఫ్ నుంచి చెన్నై సూపర్ కింగ్స్ తప్పుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కూడా దాదాపుగా ప్లే ఆఫ్ నుంచి తప్పుకున్నట్టే. రాజస్థాన్ రాయల్స్ జట్టుకు కూడా ఇక ప్లే ఆఫ్ అవకాశం లేదు. ఎందుకంటే ఈ జట్టుకు మిగిలింది మూడు మ్యాచ్‌లే. మూడింటి గెలిచినా 12 పాయింట్లు మాత్రమే ఉంటాయి.

# వైభవ్ పిల్లాడు కాదు.. చిచ్చర పిడుగు

## చిన్న వయసులో అసాధారణ ప్రదర్శన

## సూర్యవంశీపై ప్రధాని మోదీ ప్రశంసల జల్లు



రాజస్థాన్ రాయల్స్ చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల జల్లు కురిపించారు. చిన్న వయసులో సూర్యవంశీ అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నాడని కొనియాడారు. బీహార్ వేదికగా జరగనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను నరేంద్ర మోదీ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైభవ్ సూర్యవంశీ గురించి ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఐపీఎల్‌లో వైభవ్ 35 బంతుల్లో సాధించిన సెంచరీని ప్రస్తావిస్తూ ప్రశంసల జల్లు కురిపించారు.'ఐపీఎల్‌లో బిహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ ఆటను చూశాను. అతను అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. ఇంత చిన్న వయసులో ఇంత పెద్ద రికార్డ్ సాధించడం గొప్ప విషయం. అతని ఆట వెనుక ఎంతో కష్టం ఉంది. వివిధ స్థాయిల్లో మ్యాచ్‌లు ఆడటం వైభవ్‌కు సహాయపడింది. ఎవరైతే ఎంత ఎక్కువగా ఆడుతారో.. వారు ఎక్కువగా రాణిస్తారు. ఎన్‌డీఏ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది.మన అథ్లెట్లకు కొత్త క్రీడలు ఆడేందుకు అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో గట్కా, ఖోఖో, మల్కాంబ్, యోగాసన అనే కొత్త క్రీడలను చేర్చారు. ఇటీవల అథ్లెట్లు కొత్త క్రీడల్లో మెరుగైన ప్రదర్శన చేస్తున్నారు. వుషు, లాన్ బాల్స్, రోలర్ స్కేటింగ్ వంటి క్రీడల్లో సత్తా చాటుతున్నారు. దేశంలో కొత్త విద్య విధానాన్ని తీసుకొచ్చాం. ఈ పాలసీ ద్వారా విద్యలో క్రీడలను భాగం చేసాం. దేశంలో మంచి ఆటగాళ్లతో పాటు అద్భుతమైన క్రికెట్ ఎక్స్‌పర్ట్స్‌ను తయారు చేయడమే ఈ పాలసీ లక్ష్యం. జీవితంలో ప్రతీ అంశంలో క్రీడా స్ఫూర్తి కీలకమైన పాత్ర పోషిస్తుందని మాకు తెలుసు. క్రీడల ద్వారా టీమ్ వర్క్ నేర్చుకుంటాం. కలిసి కట్టుగా ముందుకు వెళ్లడం ఎలాగో తెలుసుకుంటాం.'అని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2025 మే 4 నుంచి 15 వరకు బీహార్, న్యూఢిల్లీ వేదికగా జరగనున్నాయి. బెంగళూరులోని పాట్నా, రాజ్‌గిర్, గయ, భగల్పూర్, బెగుస రాయ్‌లు ఈ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి.

# దిల్ రాజు గారి 'లోర్వెన్ AI' స్టూడియో ఎంటర్‌టైన్‌మెంట్ వరల్డ్ ని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను

## 'లోర్వెన్ AI' స్టూడియో లాంచ్ ఈవెంట్ లో తెలంగాణ ఐటీ మినిస్టర్ శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

'మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతున్న టెక్నాలజీని సినీ రంగంలోకి పరిచయం చేయాలనే దృఢ సంకల్పంతో దిల్ రాజు గారు 'లోర్వెన్ AI' స్టూడియోని లాంచ్ చేయడం అభినందనీయం. 'లోర్వెన్ AI' స్టూడియో ఎంటర్టైన్మెంట్ వరల్డ్ ని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను'అన్నారు తెలంగాణ ఐటీ మినిస్టర్ శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు 'లోర్వెన్ AI' స్టూడియోని గ్రాండ్ గా లాంచ్ చేశారు. ఈ ఈవెంట్ కి తెలంగాణ ఐటీ మినిస్టర్ శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సినీ పరిశ్రమకు చెందిన అతిరధమహారధులు హాజరైన ఈ వేడుకు చాలా గ్రాండ్ గా జరిగింది.

'లోర్వెన్ AI' స్టూడియో లాంచ్ ఈవెంట్ లో తెలంగాణ ఐటీ మినిస్టర్ శ్రీ డి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నా మిత్రులు దిల్ రాజు గారు మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతున్న టెక్నాలజీని సినీ రంగంలోకి పరిచయం చేయాలనే దృఢ సంకల్పంతో ఈరోజు'లోర్వెన్ AI' స్టూడియోని లాంచ్ చేస్తున్న సందర్భంలో వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పేరుగాంచిన నిర్మాతలు దర్శకులు సినీ రంగంలో వివిధ స్థాయిల్లో వారి పాత్ర నిర్వహిస్తున్న అందరికీ నమస్కారం. దిల్ రాజు గారి విజన్ కి కంగ్రాజులేషన్స్. మూవీ వరల్డ్ కి ఫ్యూచర్సిక్ టెక్నాలజీని బిల్డ్ చేసిన దిల్ రాజు గారికి వారి టీం కి అభినందనలు. క్వాంటం నెక్స్ట్ లెవెల్ ఆఫ్ టెక్నాలజీ. వారు 'లోర్వెన్ AI' స్టూడియోలో భాగస్వామ్యం కావడం అభినందనీయం. తెలంగాణ టెక్నాలజీ డ్రివెన్ స్టేట్. గత మూడు దశాబ్దాలుగా మనం లీడర్స్ ఆఫ్ టెక్నాలజీ అని ఈ వరల్డ్ కి ప్రూవ్ చేసుకున్నాం. హాలీవుడ్ కి ధీటుగా హైదరాబాదు ఎదుగుతోంది. ఈరోజు జరిగిన నాలుగు ప్రొడక్ట్స్ లాంచ్ ఎంటర్టైన్మెంట్ లో గేమ్ చేంజెర్స్ అనిపిస్తున్నాయి. ఈ టెక్నాలజీని మూవీతో బ్లెండ్ చేయడమనేది ఎంటర్టైన్మెంట్ నెక్స్ట్ లెవెల్ స్టెప్. దిల్ రాజు గారు వారి టీం కలిసి చేసిన ఈ ప్రొడక్ట్ అద్భుతం. చాలా సినిమాలు ఎఐ ఇంటిలిజెన్స్ ఆధారంగా వస్తున్నాయి. క్రియేటివిటీని డూప్లికేట్ చేయలేం గానీ క్రియేటివిటీని టెక్నాలజీ తో ఎన్హాన్స్ చేయవచ్చు. టెక్నాలజీ కొత్త అవకాశాలు తెరపైకి వస్తాయి. కొత్త కొత్త ఉద్యోగాలు వస్తాయి. చాలా జాబ్స్ క్రియేట్ అవుతాయి. ప్రతి రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అడాప్ట్ చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. మూవీస్ కూడా న్యూ పేజ్ ఆఫ్ ట్రాన్స్ఫర్మేషన్ లోకి వెళ్తున్నాయి. ఈ ట్రాన్స్ఫర్మేషన్ లో ఎవరైతే లీడ్ తీసుకుంటారో వాళ్లే లీడర్స్. దిల్ రాజు గారు ఎప్పుడు కూడా ముందు వరుసలో ఉండి లీడర్ గానే ఆయన జర్నీని కొనసాగిస్తున్నా. ఆయన 'లోర్వెన్ AI' స్టూడియో నెక్స్ట్ లెవలో టెక్నాలజీ లోకి వెళ్లాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. దిల్ రాజు గారు ఈ విజన్ తో రావడం చాలా ఆనందాన్నిచ్చింది. దిల్ రాజు గారి లాంటి కింగ్ ఆఫ్ మూవీ ప్రొడక్షన్ ప్రొడ్యూసర్ ఏఐ లోకి రావడం శుభ పరిణామం. ఆయన ఈ వేడుకకి నన్ను ఆహ్వానించడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. దిల్ రాజు గారికి వారి కుటుంబానికి వారి టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. ఇది అద్భుతమైనటువంటి విజయాన్ని సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను'అన్నారు

డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. దిల్ రాజు గారిని ఈ ప్రోడక్ట్ గురించి అడిగినప్పుడు దీనివల్ల చాలా వర్క్ లోడ్ తగ్గుతుందని చెప్పారు. ఈరోజు అది ప్రజెంట్ చేసి చూపించారు. ఏఐ మన ఐడియా ని ఎంతో కొంత ఎన్హాన్స్ చేసి ప్రజెంట్ చేస్తుంది. అది యూజ్ ఫుల్ అవుతుందని గట్టిగా నమ్ముతున్నాను. మారుతున్న కాలాన్ని బట్టి మనము మారాలి. పరిగెత్తాలి. దిల్ రాజు గారికి ఆల్ ది వెరీ బెస్ట్'అన్నారు

డైరెక్టర్ వంశీ పైడిపల్లి మాట్లాడుతూ... అందరికి నమస్కారం. రాజుగారు లార్డ్ వెంకటేశ్వర పేరుతోనే 'లోర్వెన్ AI' పెట్టారు. వెంకటేశ్వర స్వామి మనందరి ఎమోషన్. క్రియేటివిటీ అనేది ప్యూర్ ఎమోషన్. దిల్ రాజు గారు ఎప్పుడు దూర దృష్టితో ఆలోచిస్తారు. రాజుగారు ఎఐ గేమ్ లో అందరికంటే ముందే ఎంటర్ అయ్యారు. ఈ ప్రోడక్ట్ లో ఉన్న గ్రేట్నెస్ ఏంటంటే ఇందులో అన్ని ఇండియన్ ఫిలిమ్స్ సంబంధించిన ఇంటిలిజెన్స్ ని ఫీడ్ చేశారు. ఇది తప్పకుండా చాలా యూజ్ ఫుల్ గా ఉంటుంది టీమ్ అందరికీ వెరీ బెస్ట్'అన్నారు



డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ... దిల్ రాజు గారు మా అందరికీ షాక్ ఇచ్చారు. అందరికంటే ముందుగా ఎఐని అడాప్ట్ చేసుకున్నారు. ఆయన ప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు నాకు చాలా బాగా అనిపించింది. ఇలాంటివి చాలా యూజ్ ఫుల్ గా ఉంటాయి. రాజు గారు చాలా హ్యాపీగా ఉంది. ఇది అందరికీ హెల్ప్ అవుతుంది. దిల్ రాజు గారికి అభినందనలు'అన్నారు

డైరెక్టర్ బాబీ మాట్లాడుతూ... ఇలాంటి టెక్నాలజీని అందుబాటులోకి తెస్తున్న దిల్ రాజు గారికి ధన్యవాదాలు. నాకు తెలిసిన ఏఐ అంటే దిల్ రాజు గారి శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్. నేను మిస్టర్ పర్ఫెక్ట్ సినిమాకి ఒక రైటర్ గా జాయిన్ అయ్యాను. ఒక ఐడియా ని ఎలా జనరేట్ చేయాలి దాన్ని ఎలా డెవలప్ డెవలప్మెంట్ చేసుకుంటూ తీసుకెళ్లాలని దిల్ రాజు గారి దగ్గరే చూశాను. ఈ కంపెనీ బిగ్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను

డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ .. రాజు గారు ఈ ప్రాజెక్టు గురించి చెప్పున్నప్పుడు ఆయన ఎంత హానెస్ట్ గా ఉన్నారో అర్థమైంది. ఈ ప్రోడక్ట్ లో ఆయన పేషన్ కనిపించింది. అప్డేట్ కావడం అంతా ఈజీ కాదు .దిల్ రాజు గారి కి కంగ్రాట్యులేషన్స్. ఈ సాఫ్ట్వేర్ యూజ్ చేయడానికి ఆసక్తి ఎదురు చేస్తున్నాను. ఇది క్రియేటివిటీని ఎన్హాన్స్ చేస్తుందని భావిస్తున్నాను. గుడ్ లక్'అన్నారు

దర్శకేంద్రులు రాఘవేంద్రరావు మాట్లాడుతూ... లార్డ్ వెంకటేశ్వర స్వామిని దిల్ రాజు గారు నమ్ముకున్నారు. కాబట్టి విజయాలే తప్ప అపజయాలు ఉండవు. దిల్ రాజు గారి కాంట్రిబ్యూషన్ కి ఆల్ ది వెరీ బెస్ట్ చెబుతూ ఈ కంపెనీ పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను.

డైరెక్టర్ వివి వినాయక్ మాట్లాడుతూ.. లెజెండ్రీ డైరెక్టర్ రాఘవేంద్రరావు గారితో కలిసి ఈ స్టేజిని పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. లార్డ్ వెంకటేశ్వర పేరు పై దిల్ రాజు గారు పెట్టిన అన్ని బిజినెస్ లు సక్సెస్ అయ్యాయి. ఇది కూడా సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. దిల్ రాజు గారికి ఆల్ ది వెరీ బెస్ట్.

నిర్మాత దిల్ రాజ్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఏఐ గురించి గత రెండేళ్లుగా డిస్కషన్ స్టార్ట్ చేశాం. మా కంపెనీ నుంచి స్టార్ట్ అయిన టీం, క్వాంటం తో కలసి సినిమా గురించి డెవలప్ చేయాలని నిర్ణయించుకున్నాం. 360 డిగ్రీస్ సినిమాని ఎలా చేయొచ్చు అనేది క్రియేటివ్ గా డెవలప్ చేయడం జరిగింది. స్క్రిప్ట్ ఐడియా నుంచి స్క్రిప్ట్ ఫైనల్ అయ్యేవరకు ఒక స్టేజ్. న్యూ కమ్మర్స్ కి ఇది చాలా యూజ్ ఫుల్ గా ఉంటుందని డెవలప్ చేయడం జరిగింది. స్క్రిప్ట్ అయిపోయిన తర్వాత మేజర్ గా ప్రీ ప్రొడక్షన్ గురించి ఎంత టెన్షన్ పడుతున్నామో సినిమా వాళ్ళకి తెలుసు. సెకండ్ స్టేజ్ ప్రీ ప్రొడక్షన్. తర్వాత షూటింగ్ ప్రాసెస్, పోస్ట్ ప్రొడక్షన్. తర్వాత ప్రమోషన్స్. ఇలా స్టెప్ బై స్టెప్ గా డెవలప్ డెవలప్ చేయడం జరిగింది. స్క్రిప్ట్ అయిపోయిన తర్వాత చేసే ప్రీ ప్రొడక్షన్ ని ఎఐ లో ఎలా చేయొచ్చు అనేది చేయడం జరిగింది. అది చాలా మిరాకిల్ గా అనిపిస్తుంది. చాలామంది డైరెక్టర్స్ కి ప్రొడ్యూసర్స్ కి దీని గురించి చూపించడం జరిగింది.
అందరూ కూడా అప్రిషియేట్ చేశారు. వాళ్ళ అప్రిషియేషన్ ఒక ఎనర్జీని ఇచ్చింది. స్క్రిప్ట్ కంప్లీట్ అయిన తర్వాత ప్రీ ప్రొడక్షన్ లో మనం హోమ్ థియేటర్ లో విత్ సౌండ్ ఎఫెక్ట్స్ సినిమా చూడొచ్చు. అది మెయిన్ టార్గెట్. పోస్ట్ ప్రొడక్షన్లో డైరెక్టర్ ఏది అనుకుని సినిమాని తీశాడు ఫైనల్ కట్ సినిమా చూడొచ్చు. ఈ విషయంలో ముఖ్యంగా మూడు టార్గెట్స్ ఉన్నాయి. సక్సెస్ పర్సెంటేజ్ ని పెంచవచ్చు. ప్రీ ప్రొడక్షన్ పోస్ట్ ప్రొడక్షన్ లో డైరెక్టర్ కి టైం సేవ్ అవుతుంది. టైమ్ సేవ్ అవ్వడం వల్ల దర్శకులు ఇంకా ఎక్కువ సినిమాలు తీస్తారు.
అలాగే ప్రొడ్యూసర్స్ కి టైం సేవ్ కావడం వల్ల మనీ సేవ్ అవుతుంది. 'లోర్వెన్ AI' అనేది ఎమోషన్ లేని ఒక ఫస్ట్ ఏడి గా భావించవచ్చు. ఇది డైరెక్టర్స్ కి క్రియేటివ్ సైట్ చాలా హెల్ప్ ఫుల్ గా ఉంటుంది. మా సంస్థలో రూపొందుతున్న విజయ్ దేవరకొండ తో రౌడీ జనార్ధన సినిమా తీస్తున్న డైరెక్టర్ రవికిరణ్ ఇందులో వర్క్ చేస్తున్నాడు. తన స్క్రిప్ట్ ప్రీ ప్రొడక్షను ఇందులోనే జరుగుతుంది. అలాగే కొత్త వాళ్ళతో చేస్తున్న తెల్ల కాగితం అనే సినిమా కూడా జరుగుతుంది. అలాగే ఒక విఎఫ్ఎక్స్ సినిమా చేయబోతున్నాం. దాని వర్క్ కూడా ఇందులోనే జరుగుతుంది. అలాగే ఒక స్క్రిప్ట్ ని కూడా ఇందులోనే డెవలప్ చేస్తున్నాం. దీన్ని అందరికీ ఉపయోగపడేలా డెవలప్ చేస్తున్నాం .ఇది అందరికీ అందుబాటులోకి వచ్చేలాగా ప్రయత్నం చేస్తున్నాం. మా కంపెనీ కాకుండా మిగతా ప్రొడ్యూసర్స్ ప్రొడక్షన్ హౌసెస్ 'లోర్వెన్ AI' కావాలనుకుంటే సంప్రదించొచ్చు. అందరికీ థాంక్యు వెరీ మచ్'అన్నారు.

నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ.. తెలంగాణ మంత్రివర్యులు శ్రీధర్ గారికి, దర్శకులు రాఘవేంద్రరావు గారికి, ఈ వేడుకకు విచ్చేసిన అందరికీ పేరుపేరునా అభివందనం. దిల్ రాజు గారు పాతికేళ్లుగా నాకు తెలుసు. ఆయన ప్రతి దాంట్లో ముందు వరుసలో ఉంటారు. ఇప్పుడు అదే క్రమంలో ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలోకి ఏఐ ని ప్రవేశ పెట్టడంలో ముందడుగు వేశారు. సినిమా ఇండస్ట్రీకి ఎఐ ఒక కోలాబరేటరీ అని భావిస్తున్నాను. తన ప్రతిష్టాత్మకమైన కంపెనీని లోగోని లాంచ్ చేసిన అవకాశం ఇచ్చిన దిల్ రాజు గారికి ధన్యవాదాలు. సినిమా రసెస్ చూపించి రిజల్ట్ ఏమిటని ఎఐని అడగాలని వుంది'అన్నారు

వైఘా దిల్ రాజు మాట్లాడుతూ.. లోర్వెన్ AI స్టూడియో లాంచ్ ఈవెంట్ కి ముఖ్యఅతిధిగా విచ్చేసిన తెలంగాణ ఐటి మినిస్టర్ శ్రీధర్ బాబు గారికి, ఈ వేడుకకు విచ్చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇది డ్రీమ్ కం ట్రూ మూమెంట్. మా ఇష్ట దైవం లార్డ్ వెంకటేశ్వర స్వామి పేరుతో ఈ కంపెనీకి లోర్వెన్ AI అనిపెట్టడం జరిగింది. ఎంటర్టైన్మెంట్ ఒకదానికొకటి ముడి వేసుకుంటూ ముందుకు వెళుతుంది. లోర్వెన్ AI ఫ్యూచర్ గా భావిస్తున్నాము. థాంక్యూ సో మచ్ క్వాంటం గ్లోబల్ ఏఐ. వారి డెడికేషన్ తో ఈ టూల్ ని డెవలప్ చేయడం జరిగింది. మా లోర్వెన్ AI టీం కి థాంక్యూ. లోర్వెన్ AI ఆలోచన మా హస్బెండ్ దిల్ రాజు గారిది. ఆయన విజన్ మహా అద్భుతం. నన్ను ఎంతగానో ఎంకరేజ్ చేసినందుకు థాంక్యూ. అందరికీ థాంక్యూ సో మచ్. ఈ వేడుకలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్, కేఎల్ దామోదర్ ప్రసాద్, సాహు గారపాటి, ఇంద్రగంటి మోహన కృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ చేతులమీదుగా 'గోకులం సిగ్నేచర్ జువెల్స్' సరికొత్త షోరూమ్ ప్రారంభోత్సవం

హైదరాబాద్ : గోకులం సిగ్నేచర్ జువెల్స్ కొత్త షోరూమ్ ప్రారంభోత్సవం ఆదివారం అంగరంగవైభవంగా జరిగింది.





కూకట్‌పల్లిలోని నెక్సస్ మాల్ ఎదురుగా ఉన్న వాసవి శ్రీశ్రీ సిగ్నేచర్‌లో 'గోకులం సిగ్నేచర్ జువెల్స్' సరికొత్త షోరూమ్ ను హీరోయిన్ కాజల్ అగర్వాల్ చేతులమీదుగా ప్రారంభించారు. తెనాలికి గర్వకారణమైన గోకులం సిగ్నేచర్ జువెల్స్ ఇప్పుడు హైదరాబాద్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడం ఆనందంగా ఉందని నిర్వాహకులు శ్రీ పొత్తూరి సుబ్బా రావు, శ్రీమతి పొత్తూరి లలిత కుమారి, మరియు శ్రీ బాబు రావు గారు అన్నారు. భారతీయ మహిళల స్కిన్ టోన్‌కు తగ్గట్టుగా సిల్వర్‌లో సరికొత్త అధ్యయానికి నాంది పలికారు.

ఈ ప్రారంభోత్సవ వేడుక సందర్భంగా మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ, "గోకులం సిగ్నేచర్ జువెల్స్" షోరూమ్‌లో సిల్వర్ జ్యువలరీ, లాబ్ గ్రోన్ డైమండ్స్, వివాహ వేడుకలు మరియు అన్ని సందర్భాలకు ప్రత్యేక కలెక్షన్స్ ఉన్నాయి. డైమండ్ సెట్‌ను ధరించి చూసినప్పుడు చాలా బాగుంది' అని తెలిపారు.

షోరూమ్ నిర్వాహకులు మాట్లాడుతూ..''కూకట్‌పల్లిలో తమ షోరూమ్‌కు మంచి స్పందన లభిస్తుందని ఆశిస్తున్నాం, ఎన్నో సంవత్సరాల నుంచి మాకు ప్రజలు మంచి పేరు తెచ్చి మమల్ని ఆదరిస్తున్నారు మేము మా కస్టమర్లకు నూతన మోడల్స్, నాణ్యత, మన్నికతో వెండి, వజ్ర ఆభరణాలను అందిస్తున్నామని చెప్పారు. గాజులు, మంగళ సూత్రం, వివాహాది శుభకార్యాల కోసం ప్రత్యేక బ్రైడల్ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

"గోకులం" అనే పేరు శ్రీకృష్ణుని నివాసం యొక్క సంతోషకరమైన సారాంశం నుండి ప్రేరణ పొందింది-ఆనందం, ఆకర్షణ మరియు దైవిక వేడుకలకు ప్రతీక. ప్రతి ముక్క ఈ స్ఫూర్తితో రూపొందించబడింది, మేము సృష్టించే ఆభరణాలలో దయ, అందం మరియు పండుగను తీసుకువస్తుంది. అభివృద్ధి చెందుతున్న ఆభరణాల మార్కెట్‌లో వెండి ప్రకాశిస్తూనే ఉంది కాబట్టి, డిజైనర్ వెండి ఆభరణాలను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో గోకులం యొక్క హైదరాబాద్ అరంగేట్రం ఒక ప్రధాన దశను సూచిస్తుంది. దశాబ్దాల నైపుణ్యంతో, బ్రాండ్ సున్నితమైన డిజైన్, క్లిష్టమైన పనితనం మరియు సమకాలీన అప్పీల్ ద్వారా వెండి యొక్క గ్రహించిన విలువను పెంచడానికి ప్రసిద్ధి చెందింది.

కొత్త అవుట్‌లెట్ యొక్క ప్రధాన హైలైట్ NEELA-ఇది ల్యాబ్-పెరిగిన వజ్రాల ఆభరణాల ప్రత్యేక శ్రేణి. ఈ అద్భుతమైన ముక్కలు నైతిక సోర్సింగ్, పర్యావరణ స్పృహ మరియు స్థోమత కలిపి, ప్రతి స్త్రీ తన కల వజ్రాన్ని సొంతం చేసుకోగలదని నిర్ధారిస్తుంది. ఈ ఈవెంట్ అంతర్జాతీయ క్రికెట్ స్టార్ డేవిడ్ వార్నర్‌తో ఇటీవలి బ్రాండ్ సహకారాన్ని గుర్తించింది, అతను ప్రచార ప్రచారం ద్వారా గోకులం కుటుంబానికి తన శక్తివంతమైన శక్తిని జోడించాడు. హైదరాబాద్‌లో విజయవంతంగా ప్రారంభించడంతో, గోకులం సిగ్నేచర్ జ్యువెల్స్ కొత్త మార్కెట్‌లలో ప్రకాశవంతంగా ప్రకాశించడానికి సిద్ధంగా ఉంది, ప్రతి కస్టమర్‌కు ఆనందం, విశ్వాసం మరియు చక్కదనాన్ని అందిస్తుంది.ఈ కార్యక్రమానికి కాజల్ అగర్వాల్ హాజరైన సందర్భంగా అభిమానులు భారీ సంఖ్యలో షోరూమ్ వద్దకు చేరుకొని ఆమెను చూసేందుకు ఉత్సాహం చూపించారు.

# జూలై 4న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న హీరో నితిన్, డైరెక్టర్ శ్రీరామ్ వేణు, నిర్మాత దిల్ రాజు కాంబినేషన్ క్రేజీ మూవీ "తమ్ముడు"

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ రోజు దర్శకుడు శ్రీరామ్ వేణు పుట్టిన రోజు సందర్భంగా "తమ్ముడు" మూవీ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు. జూలై 4న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన ఓ స్పెషల్ వీడియో క్రియేటివ్ గా, ఎంటర్ టైనింగ్ గా ఉండి ఆకట్టుకుంటోంది. "తమ్ముడు" మూవీ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ డిఫరెంట్ గా ప్లాన్ చేశారు మేకర్స్. ఈ చిత్రంలో నటించిన వివిధ భాషలకు చెందిన యాక్టర్స్ స్వసిక విజయన్, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, లయ, బేబి శ్రీరామ్ దీత్య ఒక్కొక్కరుగా డైరెక్టర్ శ్రీరామ్ వేణు దగ్గరకు వస్తారు. వీళ్లు తనకు బర్త్ డే విశెస్ చెప్పేందుకు వచ్చారని శ్రీరామ్ వేణు అనుకోగా...వాళ్లు మాత్రం "తమ్ముడు" సినిమా రిలీజ్ ఎప్పుడు ?, ప్రమోషన్ ఎప్పుడు బిగిన్ చేస్తారు ? అడుగుతారు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టాలీవుడ్ లోకి అడుగుపెడుతున్న లయ. 'తన పోస్టర్ కూడా రిలీజ్ చేయలేదు, రిలీజ్ డేట్ చెప్పడం లేదు' అని అడుగుతుంది. చివరలో బేబి శ్రీరామ్ దీత్య కూడా 'నేను థర్డ్ క్లాస్ లో ఉన్నప్పుడు మూవీ స్టార్ట్ చేశారు, ఇప్పుడు నేను ఫిఫ్త్ క్లాస్ చదువుతున్నా, మూవీ రిలీజ్ డేట్ ఎప్పుడు '? అని అడుగుతుంది.



దీంతో డైరెక్టర్ శ్రీరామ్ వేణు వాళ్లకు ఏం చెప్పాలో తెలియక మీకు ఇన్ఫామ్ చేస్తానంటూ పంపిస్తారు. చివరలో ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ శ్రీరామ్ వేణు బర్త్ డే కేక్ కట్ చేయడంతో పాటు జూలై 4న "తమ్ముడు" మూవీ రిలీజ్ అంటూ ప్రకటిస్తారు. మంచి ఫన్ తో డిజైన్ చేసిన ఈ వీడియో క్రియేటివ్ గా ఉండి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది.శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా..దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్ లో "తమ్ముడు" సినిమా వస్తుండటం సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రేక్షకులకు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ను "తమ్ముడు" సినిమాతో అందించబోతున్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు.



# వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ లాంచ్ చేసిన నటి అనన్య నాగళ్ల

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఇన్‌ఓర్బిట్ మాల్‌లోని L-2 మెయిన్ ఆట్రియంలో వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ టాలీవుడ్ నటి అనన్య నాగళ్ల హాజరై, ఈవెంట్‌కు మరింత ఆకర్షణను జోడించారు.


గోల్డ్ బార్ ఛాలెంజ్ అనేది బలం, నైపుణ్యాన్ని పరీక్షించే ఒక ఆట, ఇందులో పాల్గొనేవారు నిర్ణీత సమయంలో ఒక చేతితో లాక్ చేయబడిన బాక్స్ నుండి బంగారు బార్‌ను బయటకు తీయాలి.ఈ ఈవెంట్‌లో పాల్గొన్నవారు తమ నైపుణ్యాలను ప్రదర్శించి, ఉత్సాహంగా పోటీపడ్డారు. విజేతలకు నగదు బహుమతులు, ఆకర్షణీయమైన బహుమానాలు లేదా ఇతర ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. అనన్య నాగళ్ల మాట్లాడుతూ, "ఈ గోల్డ్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ చాలా ఉత్తేజకరంగా ఉంది. పాల్గొనేవారి ఉత్సాహం, నైపుణ్యం చూసి ఆనందంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపడమే కాక, వినోదాన్ని కూడా అందిస్తాయి," అని అన్నారు. ఇన్‌ఓర్బిట్ మాల్‌లో జరిగిన ఈ ఈవెంట్‌కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, ఉత్సవ వాతావరణంలో పాల్గొన్నారు. వింధ్య గోల్డ్ బార్ ఛాలెంజ్ హైదరాబాద్‌లో వినోదం, ఉత్సాహం నిండిన ఒక గొప్ప కార్యక్రమంగా నిలిచింది.

# నాని వరుసగా సక్సెస్ ఫుల్ చిత్రాలు

నాచురల్ స్టార్ నాని వరుసగా సక్సెస్ ఫుల్ చిత్రాలతో మంచి ఊపుమీదున్నాడు. అంతేకాదు నాని సినిమాలకు తెలుగు స్టేట్స్ తో పాటు ఓవర్సీస్ లో కూడా మార్కెట్ పెరుగుతోంది. ఇప్పటికే అక్కడ ఈ సినిమా నార్త్ అమెరికాలో %వి%1.7 మిలియన్ డాలర్స్ కలెక్ట్ చేసి %వి% 2 మిలియన్స్ వైపు పరుగులు తీస్తోంది. ఈ సినిమాలో నాని.. అర్జున్ సర్కార్ అనే పోలీస్ ఆఫీసర్ పాత్రలో ఇమిడిపోయారు. తన పాత్రలో వేరియేషన్స్ చూపించాడు. ఇక నార్త్ అమెరికాలో మహేష్ బాబు, అల్లు అర్జున్, ప్రభాస్, ఎన్టీఆర్ ల తర్వాత వరుసగా ఐదు %వి%1.5 మిలియన్ డాలర్స్ కలెక్ట్ చేసిన హీరోగా రికార్డు క్రియేట్ చేశాడు.అంతేకాదు అమెరికా మార్కెట్ లో 11వ వన్ మిలియన్ యూఎస్ డాలర్స్ అందుకున్న మూవీగా హిట్3 నిలిచింది. ఈ సినిమా మొదటి రోజు రూ. 43 కోట్ల గ్రాస్ వసూల్లతో నాని కెరీర్ లోనే తొలి రోజు అత్యధిక వసూళ్లను రాబట్టిన చిత్రంగా నిలిచింది. రెండో రోజు కూడా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లను రాబట్టింది. మూడు రోజు శని వారం ఈ సినిమా మంచి వసూళ్లనే దక్కించుకుంది. ఈ సినిమా మూడో రోజు రూ. 9 కోట్ల షేర్ (రూ. 17 కోట్ల గ్రాస్) వసూళ్లను రాబట్టింది. ఓవరాల్ గా ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ. 40 కోట్ల షేర్ (రూ. 75 కోట్ల గ్రాస్) వసూళ్లను రాబట్టినట్టు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ. 48.90 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది. రూ. 50 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్ తో బరిలో దిగింది. ఈ సినిమా మరో రూ. 10 కోట్లు రాబడితే బ్రేక్ ఈవెన్ టార్గెట్ పూర్తి చేసుకుంటుంది. మొత్తంగా హిట్ 3 మూవీ నాని కెరీర్ లోనే మూడో రూ. 100 కోట్ల గ్రాస్ చిత్రంగా నిలిచే అవకాశాలున్నాయి. గతంలో దసరా, సరిపోదా శనివారం సినిమాల తర్వాత హిట్ 3 బాక్సాఫీస్ దగ్గర సరికొత్త బెంచ్ మార్క్ క్రియేట్ చేయడం పక్కా అని చెప్పొచ్చు.

# తండేల్ కథతో వెబ్ సిరీస్..

అక్కినేని నాగ చైతన్య హీరోగా నటించిన సినిమా 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అల్లు అరవింద్ రూపొందించారు. ఇది బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని తెరకెక్కించారనే సంగతి తెలిసిందే.



ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లా డి.మత్స్యలేశం గ్రామంలో జరిగిన రియల్ లైఫ్ ఇన్సిడెంట్స్ ని బేస్ చేసుకొని ఈ సినిమా తీశారు. అయితే ఇప్పుడే ఇదే కథతో ఓ వెబ్ సిరీస్ రాబోతోందని తెలుస్తోంది. శ్రీకాకుళంలోని మత్స్యలేశం గ్రామంలోని జాలర్ల కథని వెబ్ సిరీస్ గా తీయడానికి ప్లానింగ్ జరుగుతోందని ఫిలిం సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. దీనికి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తారని వార్తలు ప్రచారంలో ఉన్నాయి. దీనికి 'అరేబియన్ కడలి' అనే టైటిల్ అనుకుంటున్నారట. ఈ మేరకు అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీతో డీల్ కుదిరిందని అంటున్నారు. ఇందులో నిజమెంతనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకూ ఆగాల్సిందే. 2018లో ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లాలోని డి. మత్స్యలేశం గ్రామానికి చెందిన 22 మంది జాలర్లు చేపల వేటకు వెళ్లగా.. పొరపాటు బోర్డర్ క్రాస్ చేసి పాకిస్థాన్ సముద్ర జలాల్లోకి వెళ్లి ఆ దేశపు కోస్ట్ గార్డులకు చిక్కారు. దాదాపు రెండేళ్ల పాటు జైలు జీవితం గడిపిన తర్వాత, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో వీరంతా ఇండియాకి తిరిగి వచ్చారు. ఈ ఇన్సిడెంట్స్ ఆధారంగా ఎమోషనల్ లవ్ స్టోరీగా 'తండేల్' సినిమా రూపొందింది. కార్తీక్ ఈ కథ రాయగా.. చందూ మొండేటి తనదైన శైలిలో సినిమాగా మలిచారు. ఇప్పుడు క్రిష్ అదే కథను వెబ్ సిరీస్ గా తీసేది నిజమే అయితే.. మత్స్యలేశ్వరం మత్స్యకారుల కథను మరింత డిటైలింగ్ గా స్క్రీన్ మీదకు తీసుకొచ్చే అవకాశం ఉంది.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756